# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :16 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: శనివారం 02-03-2024 | పేజీలు:4 వెల: 2.00


## వందశాతం ఫలితాల కోసం కృషి

జనగామ,మార్చి1: పరీక్షలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యశాఖ కృషి చేస్తోందని డీఈవో తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం టాప్10లో ఉండే విధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షతో భయం తొలిగిపోతుందని అన్నారు. పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు మరింత కష్టపడి చదవాలని సలహాలు, సూచనలు అందజేస్తామన్నారు. 10జీపీఏలో తక్కువ వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్ష విధానంలో మెళకువలు నేర్పుతారన్నారు. డీ, ఈ గ్రేడ్‌లు వచ్చిన వారు పాస్ అయ్యే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని చెప్పారు. ఇప్పటికే ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభం కాగా కొద్ది రోజుల్లోనే పదో తరగతి వార్షిక పరీక్షలకు సైతం మొదలు కానున్నాయి. పరీక్షలకు జిల్లా విద్యా శాఖ ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. సమయం దగ్గర పడుతుండడంతో పరీక్ష కేంద్రాలను నిర్ణయించడంతో పాటుగా కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారు.

## గొడ్డలితో నరికారని జగన్ననకు ఎలా తెలుసు..?



న్యూఢిల్లీ : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆయన కుమార్తె నర్రెడ్డి సునీతా రెడ్డి పేర్కొన్నారు. నాన్న హత్య కేసులో న్యాయం కోసం ఐదేండ్లుగా పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ప్రజా కోర్టులో తీర్పు కావాలని నిర్ధారిస్తుంది. నాన్నను గొడ్డలితో నరికారని జగన్ననకు ఎలా తెలుసు అని ఆమె ప్రశ్నించారు. మళ్లీ జగన్నకు ఓటేస్తే.. ప్రజలకు కష్టాలు తప్పవు అని సునీతా రెడ్డి స్పష్టం చేశారు. షర్మిల మాత్రం తనకు మొదట్నుంచి అండగా నిలిచారని ప్రకటించారు. ఢిల్లీలో నిర్వ హించిన మీడియా స మావేశంలో సునీత మాట్లాడారు.సాధారణంగా హత్య కేసులను నాలుగైదు రోజుల్లో చేధిస్తారు. నిందితులు ఎవరనేది నిర్ధారిస్తారు. కానీ వివేకానందరెడ్డి హత్య కేసులో ఐదేండ్లు అయినా ఇంకా ఎందుకు తెలియడం లేదని ప్రశ్నించారు. హత్య తర్వాత మార్చి 15, 2019న మార్చురీ బయట అవినాష్ తన వద్దకు వచ్చారు. రాత్రి 11:30 గంటలకు వరకు పెదనాన్న తన కోసం ఎన్నికల ప్రచారం చేశారని తెలిపారు. సినిమాల్లో చూపించే విధంగా హంతకులు మన మధ్యే ఉంటారు. మనం మాత్రం రియలైజ్ కాలేం. వివేకాను చంపిన వారిని వదిలిపెడితే ఏం సందేశం వెళ్తుంది..? సీబీఐ దర్యాప్తు ఎందుకు త్వరగా పూర్తికావట్లేదు..? నాన్నను గొడ్డలితో చంపారనే విషయం జగన్ననకు ఎలా తెలుసు..? అది బయటకు రావాలని సునీత డిమాండ్ చేశారు.మా నాన్న హత్య కేసులో భాస్కర్ రెడ్డి, అవినాష్ రెడ్డి ప్రమేయం ఉందన్నారు. వాళ్లిదర్నీ జగన్‌క్షిస్తున్నారని ఆమె రక. అవినాష్ రెడ్డికి శిక్ష పడాలి.. పడుతుంది. వంచన, మోసానికి పాల్పడ్డారు. తమ అన్న పార్టీ వైసీపీకి ఓటు వేయొద్దు.. ఇదే ప్రభుత్వం మళ్లీ వస్తే ఇంకా కష్టాలే అని చెప్పారు. మాట ఇచ్చిన మీద నిలబడుతా.. విశ్వసనీయత అంటూ జగన్ పదేపదే చెప్తున్నారు. కానీ ఈ చెల్లికి ఇచ్చిన మాట ఎందుకు విస్మరించారో సమాధానం చెప్పాలన్నారు. సొంతవాళ్లను సులువుగా అనుమానించలేం.. అందుకే జగన్‌ను కలిసినప్పుడు తనకు ఆయనపై అనుమానం రాలేదు. ఒక్కో వాస్తవం బయటకు వస్తుంటే నమ్మాల్సి వచ్చింది. ఈ హత్య కేసులో 8 మంది పేర్లు బయటకు వచ్చాయి. ఇంకా రాని పేర్లు చాలా ఉన్నాయి. జగన్ పాత్రపైనా విచారణ చేపట్టాలి.. ఒక వేళ నిర్దోషిగా తేలితే వదిలేయాలి. తప్పు చేసిన వారు మాత్రం తప్పించుకోకూడదని సునీత అన్నారు.

## ఇంతకీ బీజేపీది బలుపా.. వాపా?




న్యూఢిల్లీ,తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికలలో క్రాస్ ఓటింగ్ కాంగ్రెస్, బీజేపీలకు తలనొప్పిగా మారింది. అయితే ఈ క్రాస్ ఓటింగ్ వల్ల ఎక్కుల లబ్ధి పొందింది మాత్రం భారతీయ జనతాపార్టీయే అనడంలో సందేహం లేదు. మోడీ ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టక ముందు వరకూ బీజేపీకి ఒక ప్రత్యేక రాజకీయ పార్టీ అన్న గుర్తింపు ఉండేది. పార్టీలు మారడం, ప్రభుత్వాలను కూల్చడానికి ఎమ్మెల్యేలను గంపగుత్తగా ఆకర్షించేందుకు వ్యూహాలు పన్నడం, ప్రలోభాలకు గురి చేయడం ఇవన్నీ కాంగ్రెస్ కల్చర్ అనీ, అయితే బీజేపీ అటువంటి వాటికి దూరంగా ఉండే విలువలు ఉన్న పార్టీగా బీజేపీకి ఒక ఇమేజ్ ఉండేది. క్రమశిక్షణ కలిగి, విలువలు పాటించే విషయంలో బీజేపీ ముందుంటుందన్న భావన జనబాహుల్యంలో కూడా ఉండేది. అయితే 2014 ఎన్నికలలో బీజేపీ విజయం సాధించి కేంద్రం అధాకరం తర్వాత క్రమంగా ఆ పార్టీకి ఉన్న స్పెషల్ ఇమేజ్ కనుమరుగౌతూ వచ్చింది. అధికారం, అందుకోసం ఏం చేసినా ఫరవాలేదన్న భావన ఇప్పుడు ఆ పార్టీలో నిలువెల్లా కనిపిస్తున్నాయి. ఇక ఇప్పుడు అయితే అధికారం ఒక్కటే చాలదు, చట్టసభల్లో మూడింట రెండు వంతుల మెజారిటీయే లక్ష్యం అంటోంది. అంతే కాదు.. దేశంలో ఇన్ని పార్టీలు ఎందుకు బీజేపీ ఒక్కటే చాలు అన్న భావన కూడా ఆ పార్టీ అగ్రనేతల్లో బలంగా వ్యక్తం అవుతోంది. అధికారంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ అధికారాన్ని గుప్పెట ఉంచుకోవడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. బీజేపీ తరువాత అంతటి బలం, సంస్థాగత నిర్మాణం ఉన్న కాంగ్రెస్ ను తుడిచిపెట్టేయాలన్న లక్ష్యాన్ని బాహాటంగానే ప్రకటించి అందుకు అనుగుణంగా రాజకీయ అడుగులు వేస్తోంది. అసలిప్పుడు మోడీ అండ్ కో నినాదమే కాంగ్రెస్ ముక్త భారత్. అంటే ఆ పార్టీ లక్ష్యమేమిటో, ఉద్దేశమేమిటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇదంతా కాసేపు పక్కన పెట్టి ప్రస్తుతానికి వస్తే.. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికలలో క్రాస్ ఓటింగ్ బెడదను బీజేపీ కూడా ఎదుర్కొన్నప్పటికీ, దాని వల్ల ఆ పార్టీకి ఏ మంత నష్టం వాటిల్లలేదు. కానీ కాంగ్రెస్ పార్టీకి రాజస్థాన్ లో కోలుకోలేని దెబ్బ తగిలింది. అసలింతకీ క్రాస్ ఓటింగ్ కుడితే అనర్హత వేటు పడుతుందని తెలిసీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందుకు సాహసించడం వెనుక నిస్సందేహంగా బీజేపీ ప్రోత్సాహం ఉందని పరిశీలకులు అంటున్నారు. హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ వారి క్రాస్ ఓటింగ్ కారణంగా రాజ్యసభలో బీజేపీ బలం పెరిగింది. దీంతో ఆ పార్టీకి రాజ్యసభలో మరెవరి తోడ్పాటు లేకుండా తన మాట చెల్లించేందుకు అవసరమైన మెజారిటీని నాలుగడుగుల దూరంలో నిలిపారు. అయితే ఇప్పుడున్న ప్రాంతీయ పార్టీల్లో చాలా వరకు.. బీజేపీకి పరోక్ష మద్దతుదారులుగానే ఉన్నాను కనుక భవిష్యత్ సభలో మాట నెగ్గించుకోవడం, బిల్లులు ఆమోదించడం వల్ల బీజేపీకి ఎటువంటి ఇబ్బందులు, అడ్డంకులు ఉండవని చెప్పొచ్చు. ఇక యూపీలో కూడా బీజేపీ ఇతర పార్టీల సభ్యుల క్రాస్ ఓటింగ్ వల్ల లబ్ధి పొందింది. అయితే కర్ణాటకలో మాత్రం బీజేపీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు హాజరయ్యారు. మొత్తంగా 56 రాజ్యసభ సీట్లకు ఎన్నిక జరిగితే బీజేపీ 30 గెలుచుకుని, రాజ్యసభలో 97 సీట్లతో పెద్ద పార్టీగా నిలిచింది. నామినేటెడ్ సభ్యులతో కలిసి ఎన్డీయే బలం 117 కి చేరింది. ఖాళీ స్థానాలు వదిలేస్తే రాజ్యసభ బలం 240, అంటే 121 సాధారణ మెజార్టీ కి ఎన్డీయే కేవలం నాలుగు స్థానాల దూరంలో ఉంది. అదే మూడింట రెండోతుల మెజారిటీకి 39 స్థానాలు తక్కువ. అయినా అదేమీ పెద్ద అవరోధం కాదు. ఎందుకంటే వైసీపీ, బీజేడీ, బీఎస్పీ, బీఆర్ఎస్, ఏడిఎంకే లు ఎన్డీయేకే మద్దతు పలుకుతున్నాయి. పలుకుతాయి. ఇలా చూసుకుంటే మరో పది మంది మద్దతు చూరగొంటే చాలు రాజ్యసభ లో ఎన్డీయేకు మూడింట రెండొంతుల మెజారిటీ ఉన్నట్లే. సో ఇప్పుడు ఇక బీజేపీ దృష్టంతా వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఒంటరిగానే సంపూర్ణ మెజారిటీ సాధించడంపై దృష్టి కేంద్రీకరించింది. ఈ సారి లోక్ సభ ఎన్నికలలో బీజేపీ ఒంటరిగా 370 గెలవాలి, అదే ఎన్డీయే స్థానాల సంఖ్య 400దాటాలి అని మోడీ పిలుపు వెనుక అర్ధం, ఉద్దేశం, లక్ష్యం ఇదే. లోక్ సభలో మూడింట రెండోంతుల మెజారిటీ అంటే 362 స్థానాలు. ఆ బెంచ్ మార్క్ ను దృష్టిలో ఉంచుకునే మోడీ బీజేపీ గెలవాల్సిన స్థానాల సంఖ్య 370గా టార్గెట్ ఫిక్స్ చేసుకున్నారు. ఆ లక్ష్యాన్ని సాధిస్తే బిజెపికి ఉభయ సభల్లోనూ మూడింట రెండొంతుల మెజారిటీ వచ్చేస్తుంది. అంటే ఇక ఇష్టరాజ్యంగా రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడానికి మోడీ అండ్ కోకు ఎటువంటి ఇబ్బందులూ ఉండవు. విపక్షాలు కూడా ఇదే భయంతో మోడీ హటావో అంటూ జాతీయ స్థాయిలో ఐక్య కూటమి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మరో సారి మోడీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారన్న ఆందోళనలో బీజేపీయేతర పార్టీలున్నాయి. ఇప్పటికే 2024లో బీజేపీకి సంపూర్ణ మెజారిటీ వస్తే 2029 నుంచి దేశంలో జమిలి ఎన్నికలే జరిగే అవకాశం ఉందన్న అభిప్రాయం పొలిటికల్ సర్కిల్స్ లో వ్యక్తమవుతోంది. అయితే క్రాస్ ఓటింగ్ తో రాజ్యసభలో బీజేపీకి పెరిగిన సంఖ్య బలుపా, వాపా అంటూ పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.

## కాళేశ్వరం గొప్పదనాన్ని జీర్ణించుకోలేకపోతున్న కాంగ్రెస్ : పోచారం



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ప్రతిష్టాత్మకమైనదని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి (పోచారం శ్రీనివాస్ రెడ్డి) అన్నారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా, రాష్ట్రంలో కరువును పారద్రోలేలా కేసీఆర్ నిర్మించారని చెప్పారు. ఆరు వందల మీటర్ల లోతు నుంచి నీళ్లను లిఫ్ట్ చేసే గొప్ప కార్యక్రమం కాళేశ్వరం ప్రాజెక్టని చెప్పారు. బీఆర్ఎస్ చలో మేడిగడ్డ సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి పోచారం మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును ప్రపంచం మొత్తం మెచ్చుకుంది. కానీ ప్రాజెక్టు గొప్పదనాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతున్నదని. కాళేశ్వరం నుంచి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించామన్నారు.ఇంత పెద్ద ప్రాజెక్టులో అక్కడక్కడ సాంకేతిక సమస్యలు రావడం సహజమని చెప్పారు. చిన్న చిన్న లోపాలను కాంగ్రెస్ భూతద్దంలో చూపిస్తున్నదని. పిల్లర్లు కుంగిపోతే మరమ్మతులు చేయవలసి వచ్చింది రాజకీయాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ దగ్గర ఏదో జరిగిపోయిందని తప్పుడు ప్రచారం ఉందని తెలిపారు. 86 పిల్లర్లకు 3 పిల్లర్లు కుంగిపోతే దాన్ని సరిచేయాలన్నారు. సాంకేతిక సమస్యను రాజకీయంగా చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. రైతుల పట్ల ప్రేమ ఉన్నా పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.'కాళేశ్వరంలో మొత్తం196 స్కీం ఉంది. మూడు పిలర్లు కుంగితే భూతద్దంలో పెట్టి చూస్తున్నారు. కల్వకుర్తి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్న తాము ఎన్నడు బద్నాం చేయలేదు. కడెం రెండు ప్రాజెక్టులు తెగింది. మేడిగడ్డ కేవలం కుంగింది తెగలేదు. రాజకీయాల కోసం రాజకీయ పబ్బం గడపడానికి రైతులను ఫణంగా పెట్టకండి. రైతు ప్రయోజనాలకు అడ్డు పడొద్దని డిమాండ్ చేస్తున్నాం. వచ్చే వర్ష కాలం నాటికి సుందిళ్ల, అన్నారం, ఎల్లంపల్లి, కొండపోచమ్మ, మల్లన్న సాగర్‌లో నీటిని నింపాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బంది పెడితే మీకే నష్టం. గతంలో 40 ఏండ్లయినా ఒక్కో దగ్గర ప్రాజెక్టులు పూర్తికాలేదు. కానీ తాము కాళేశ్వరం ప్రాజెక్టును మూడేండ్లలో పూర్తి చేశాం. రైతుబంధు అతిగతీ లేదు. ఇప్పటికి మూడు సార్లు పెండింగ్‌లో పెట్టారు. తాము రైతుబంధు సకాలంలో అందించాం కాబట్టే ఐదు రెట్లు ఎక్కువగా పండాయి.' అని పోచారం అన్నారు.

## సమీపిస్తున్న టెన్త్ పరీక్షల గడువు



నిజామాబాద్,మార్చి1:ప్రత్యేక శ్రద్ధపెడితే తప్ప ఈ యేడాది పది గండం విద్యార్థులు గట్టెక్కడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నామని డీఈవో అన్నారు. జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అయితే కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఎక్కడైతే ఉపాధ్యాయులు లేరో అక్కడికి ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను కేటాయిస్తున్నాం. విద్యా వలంటీర్ల నియామకం విషయంలో ప్రభుత్వ ఆదేశాల కోసం చూస్తున్నామని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా కసరత్తు చేస్తున్నామన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువులు వెనకబడ్డాయి. గతంలో కరోనా కారణంగా పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించకుండానే పాస్ చేశారు. అయితే ఈ విద్యాసంవత్సరం మాత్రం పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో పదో తరగతి విద్యార్థులు మాత్రం ఇంకా సిలబస్ పూర్తికాకపోవడం, పరీక్షలకు ఇంకా రెండు నెలల గడువే ఉండడంతో ఏవిధంగా పాస్ అవుతామోనన్న ఆందోళన చెందుతున్నారు. దసరా సెలవులు, ముందస్తు సంక్రాంతి సెలవులతో చదువులు అంతంతమాత్రంగానే జరిగాయి. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల నేపథ్యంలో వార్షిక పరీక్షల షెడ్యూల్ సమీపిస్తున్న వేళ ఫలితాలు ఏవిధంగా వస్తాయోనన్న ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.కరోనా కారణంగా జూన్ 1న మొదలుకావాల్సిన విద్యాసంవత్సరం ఆన్‌లైన్ బోధనకు పరిమితైంది. ఉపాధ్యాయులు బదిలీలతో బిజీగా ఉండడంతో బోధన అంత సవ్యంగా జరగలేదు. బదిలీలు, ముందస్తు సంక్రాంతి సెలవులతో దాదాపు నెలపాటు విద్యార్థులు విద్యాబోధనకు దూరంగా ఉండగా జనవరిలోనే పూర్తి కావాల్సిన సిలబస్ ఇంకా పూర్తికాలేదు. 70 శా తం కూడా సిలబస్ పూర్తికాక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వార్షిక పరీక్షల గడువు సమీపిస్తున్న వేళ అటు విద్యాశాఖ, ఇటు జిల్లా యంత్రాంగం పదో తరగతివిద్యార్థుల విషయంలో ఎలా ముందుకు వెళతారన్న ఆందోళన నెలకొంది.

## భార్య ఆత్మహత్యకు భర్తే కారణమని చెప్పలేం!



న్యూఢిల్లీ, భార్య ఆత్మహత్య కేసులో సరైన సాక్ష్యం లేకపోతే భర్తను దోషిగా నిర్ధారించలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు 30 ఏళ్ల నాటి కేసులో ఓ వ్యక్తిని నిర్దోషిగా తాజాగా తీర్పు ఇచ్చింది. ఈ కేసులో భర్తకు సాక్ష్య చట్టంలోని సెక్షన్ 113ఎ వర్తించదని భారతీయ సుప్రీం అనుమతి. పెళ్లైన ఏళ్లలోపు మహిళ ఆత్మహత్యకు పాల్పడితే అందుకు భర్త, అతని బంధువులే కారణమని ఊహించినట్లు సెక్షన్ 113ఎ నిర్ధారిస్తుంది. అయితే కేవలం భర్త వేధింపులే ఆత్మహత్యకు ప్రేరణ అయ్యాయని భావించలేమని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు న్యాయమూర్తి జె.బి.పార్దీవాలా, న్యాయమూర్తి మనోజ్ మిశ్ర ధర్మాసనం తమ తీర్పులో కనిపించింది. భార్య ఆత్మహత్యకు దారి తీసిన నేపథ్యంలో నిందితుడు ప్రత్యక్ష చర్య ఉందా అన్నది కూడా కీలకమేనని సుప్రీంకోర్టు లేదా విచారణ చేపట్టింది. పెళ్లై ఏడేళ్లలోపే ఆత్మహత్య జరిగింది కాబట్టి నిందితుడే కారణమని చెప్పలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. భర్త వైపు నుంచి క్రూరత్వం ఉందని కూడా నిరూపించాలి. ఈ నేపథ్యంలో సరైన సాక్ష్యం లేకుండా సెక్షన్ 113ఎ ప్రకారం నిందితుడిని దోషిగా భావించలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. నరేష్ కుమార్ అనే వ్యక్తి 1993లో అతని భార్య ఆత్మహత్యకు కారణమైనట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రయల్ కోర్టు భర్త, అతడి బంధువుల వేధింపులతోనే నరేశ్ భార్య ఆత్మహత్య చేసుకున్నట్లు తేలింది. ట్రయల్ కోర్టు తీర్పుపై నరేశ్ పంజాబ్, హరియాణా ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది. దీంతో అతడు చివరకు సుప్రీంకోర్టు తలుపుతట్టాడు. ఈ నేపథ్యంలో ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు భర్త వేధింపుల వల్లే భార్య మరణించిందని చెప్పడం ఊహాజనితమేనని తేల్చింది. ఈ మేరకు న్యాయమూర్తులు న్యాయమూర్తి జెబి పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం నరేశ్ ను నిర్దోషిగా విడుదల చేసింది. 1993లో తన భార్య ఆత్మహత్యకు ప్రేరేపించినందుకు నరేష్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. అతడిని నిర్దోషిగా ప్రకటించింది. అతని మూడు దశాబ్దాల న్యాయ పోరాటానికి సుప్రీం ముగింపు పలికింది.

## మళ్లీ బీజేపీనే అధికారంలోకి వస్తే వంటగ్యాస్ రూ.2 వేలకు పెరగొచ్చు



బెంగాల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం మళ్లీ గెలిచి కేంద్రంలో అధికారం చేపడితే.. వంట గ్యాస్ సిలిండర్ల ధర అమాంతం పెరిగిపోతుందని హెచ్చరించారు. సిలిండర్ ధర రూ. 2వేల వరకు పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదని వ్యాఖ్యానించారు.దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి మొదలైన విషయం తెలిసిందే. కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో వరుసగా రెండు సార్లు అధికారం చేపట్టిన బీజేపీ.. ఇప్పుడు హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతోంది. కేంద్రంలో మరోసారి అధికారంలోకి వస్తామని ప్రధాని మోదీ కూడా ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి 400 సీట్లకు పైగానే గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో బీజేపీ హ్యాట్రిక్‌పై మమతా బెనర్జీ స్పందించారు. ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. జర్‌గ్రామ్ జిల్లాలో నిర్వహించిన ఒక పబ్లిక్ ఈవెంట్‌లో దీదీ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే.. వాళ్లు వంట గ్యాస్ సిలిండర్ ధరలను రూ. 1,500 లేదా రూ. 2,000కి పెంచవచ్చని వ్యాఖ్యానించారు. 'రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే.. వాళ్లు వంట గ్యాస్ సిలిండర్ ధరలను రూ. 1,500 లేదా రూ. 2,000కి పెంచవచ్చు. అప్పుడు మనం మంటలను వెలిగించేందుకు కలపను సేకరించే పాత పద్ధతికే తిరిగి వెళ్లాల్సి ఉంటుంది' అంటూ వ్యాఖ్యానించారు.

## ఎస్సారెస్పీ నీళ్ల కోసం రోడ్డెక్కిన రైతన్నలు



సూర్యాపేట : కాంగ్రెస్ పాలనలో అప్పుడే ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి. ఎన్నికల్లో గెలిస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ పార్టీ గెలిచాక తన మార్క్ రాజకీయాలను మొదలు పెట్టింది. అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికొదిలేసి బీఆర్ఎస్‌ను తిట్టడమే లక్ష్యంగా ఆ పార్టీ నేతలు ముందుకెళున్నారు. సాగు, తాగు నీరులేక ప్రజలు అల్లాడుతుంటే తమాషాలు చేస్తున్నారు. తాజాగాఎస్సారెస్పీ నీళ్లు రాక తమ పొలాలు ఎండిపోతున్నాయని కడుపుమండిన రైతులు రోడ్డెక్కారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండల పరిధిలోని కోట పహాడ్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతులు పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే ఎస్సారెస్పీ ద్వారా నీటిని

## సంపాదకీయం

శనివారం 02-03-2024

# రోడ్లు మింగేస్తున్నారు..

రోడ్లు మింగేస్తున్నాయి..రెక్కాడితేగాని డొక్కాడని లక్షలాది మందిని పనుల్లేక ఆకలి కబళించడమే కాదు, ఆ కూలి పనులకెళ్లేటపుడో, వచ్చేటపుడో నల్లతాచులాంటి రోడ్లు, రోడ్లపై వాహనాలు కూడా మింగేయడం నేటి వాస్తవం. పదిహేను మంది నెక్కించుకుంటే గాని పెరిగిన పెట్రోల్ చార్జీలతో తమ జీవిత బండిని నెట్టుకుపోలేని ఆటోలు, పశువుల్లాగా మందే సుకుని నడిచే ట్రాక్టర్ ట్రాలీల్లో గ్రామాల మధ్య, రాష్ట్రాల మధ్య ఆకలే కందెనగా నడిచే లక్షలాది కూలీల జీవితాలు ఏ విధంగా అర్ధాంతరంగా ముగిసిపోతున్నాయో నిన్న మోతే దగ్గర జరిగిన ప్రమాదమే సాక్ష్యం.మన రాష్ట్రంలో ఎక్కువ ప్రమాదాలు సాఎం 6 నుండి రాత్రి 9 గంటల మధ్యనే జరుగుతున్నాయి. మొత్తం 94వేలకు పై ప్రమాదాలు జరుగుతున్నట్లు చెప్తున్నాయి. ఇది మొత్తం దేశంలో జరిగిన ప్రమాదాల్లో 20 శాతం పైగానే ఉన్నాయి. ప్రమాదాల్లో పాదచారులే ఎక్కువగా మరణిస్తున్నారు. ప్రమాదాల నుంచి పాదచారులను కాపాడేందుకు 31 చోట్ల పెలికాన్ సిగల్‌లో ఏర్పాటు చేసినా... ఈ ఏడాది మృతుల సంఖ్య ఎక్కువగా ఉంది.ఈ మధ్య చోటుచేసుకున్న ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న ఏపీలో మిర్చి యార్డులో మిరప పంట అమ్మగా వచ్చిన రూ.10 లక్షల నగదుతో ఇంటికి బయల్దేరిన ముగ్గురు రైతులు ఆటో ప్రమాదంలో నగదుతోపాటు బుగ్గిపై ఆ కుటుంబం వేదన వర్ణనాతీతం. సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత సైతం ఈ వారంలోనే కారు ప్రమాదానికి బలయ్యారు. ఇలా ఎన్నో ప్రమాదాలు.ఏడెనిమిది సెకన్లలోనే వంద కిలోమీటర్లపైగా వేగ న్నందుకునే బైకులు, వాహనదారులు, వాహనాలు ఒక వైపు.. రాష్ట్రంలో గుంతలు, ఎగుడుదిగుళ్లతో నరకానికి నకళ్లుగా మారిన గుర్తు... కొన్ని దేశాల్లో వాహనాల ఉత్పత్తి దశలోనే స్పీడ్ కంట్రోల్‌కు అవసరమైన చర్యలు చేపట్టి అద్భుత ఫలితాలు సాధిస్తుండగా, మన దేశంలో అందుకు భిన్నంగా పరిస్థితి ఉంది. నిబంధనల ఒత్తిడికి అభివృద్ధి చెందిన దేశాలకు అనువైన మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలకు ఇక్కడ అనుమతిస్తున్నారు. వీటికి అనుమతించడంలో ఉన్న శ్రద్ధ, అభివృద్ధిపైనా, సరైన భద్రతా ప్రమాణాలను నెలకొల్పడంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు లేకపోవడం.. సామాన్యుల ఉసురుతీస్తోంది.ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ఏటా 13 లక్షల మంది ఉసురుతీస్తున్నాయి. మరో రెండు కోట్లకు పైగా క్షతగాత్రులవుతున్నారు. ప్రతి గంటకు 53 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని, 19 మంది ప్రాణాలు కోల్పోతున్నాయని 2022 కేంద్రప్రభుత్వ ఉనికిని స్పష్టం చేస్తోంది. వీరిలో 18 ఏళ్ల నుంచి 45 ఏళ్లలోపు వారే 69 శాతం.ఉపాధి మార్గాలు కుంచించుకుపోతున్నాయి. మోడీ సర్కారు ఏలుబడిలో... గత మూడేళ్లలో ఉపాధి హామీ పని దినాలు కోటి పడిపోయాయి. ఈ రోజుల్లో పనులు వెతుక్కుంటూ దూర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య రోజుకూ పెరిగిపోతోంది. పని కోసం నిత్యం ఆటోలు, లారీలు, వ్యాన్లు తదితర వాహనాల్లో వెళ్లే... వీరు ప్రమాదాల బారిన పడ్డారు. ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి. రోడ్ సెస్ వసూలు చేయడంపైన శ్రద్ధలో కొంతైనా రోడ్ల నిర్వహణపై పెట్టాలి. వసూలైన సెస్ కొత్త రోడ్ల నిర్మాణం, ఉన్నవాటి నిర్వహణకు మాత్రమే ఉపయోగించాలి. అలా గాకుండా ప్రభుత్వాలు 'తమ' ప్రాధాన్యతలను బట్టి మళ్లించకుండా కట్టుదిట్టమైన నిబంధనలు ఉండాలి. రోడ్డు ప్రమాద మతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకునేందుకు సకల చర్యలు చేపట్టాలి.ఈ ఏడాది మృతుల సంఖ్య అధికంగానే ఉంది. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్‌స్పీడ్, నిర్లక్ష్య డ్రైవింగ్ ఇత్యా ది కారణాలతో 2023లో 12 మంది పాదచారులు ఉన్నారు. వీరిలో అత్యధికులు వృద్ధులు, యాచకు లే.ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేసే సంఘాలు ఎప్పట్నించో మొత్తుకుంటున్న విషయమే మంటే రోడ్ ఇంజనీరింగ్ సిస్టమే మన దేశంలో, రాష్ట్రంలో అధ్వాన్నస్థితిలో ఉంది. మన తెలంగాణలో ఏడు వందలకు పైగా 'బ్లాక్ హెూల్స్' ఉన్నట్టు గుర్తించినా ఈ పదేండ్లలో ఇంకా 300కి పైగా చోట్ల రిపేర్లు జరగలేదు. అదే చేసుంటే మహబూబ్‌నగర్ జిల్లా 'పాలెం' వద్ద బస్సు తగలబడి పదుల సంఖ్యలో ప్రయాణికులు మంటలకాహుతి అయ్యుండే వారే కాదని ప్రభుత్వ నివేదిక చూస్తే అర్ధమవుతుంది.నిదానంగా వెళ్లే వాహనాలు, అత్యంత వేగంగా వెళ్లే ఎస్.యు.వి. ఇలాంటి వాహనాలు రోడ్డుపై వెళ్లడం, అక్కడే సైకిల్స్ కూడా వెళ్లడం, టర్నింగుల వద్ద సరైన సిగల్ లేకపోవడం ఒకే రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వీటిని సరి చేయడం ప్రభుత్వాల బాధ్యత.

# కుడితిలో పడ్డ ఎలుకలా బిఆర్ఎస్ !

హైదరాబాద్,సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాలలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతు న్నాయి. పొత్తులు పొడుస్తున్నాయి. పొత్తులు లేనిదే ముందుకు కదలలేని పరిస్థితి ఉందన్నది స్పష్టం. అయితే ఇరు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కేవలం లెఫ్ట్ పార్టీలతోనే వెళుతోంది. ఎపిలో కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే ఖరారు అయ్యాయి. బిజెపి పొత్తుల కోసం ఈ రెండు పార్టీలు ఎదురు చూస్తున్నాయి. అయితే బిజెపి చేరితే లెఫ్ట్ పార్టీలు దూరంగా ఉండనున్నాయి. దీంతో అవి అనివార్యంగా కాంగ్రెస్‌తో కలసి వెళతాయి. అలాగే కాంగ్రెస్ కూడా ఎవరో ఒకరు తోడుగా ఉండాలనే కోరుకుంటోంది. మొత్తంగా ఎపిలో వైసిపి ఒంటరి పోరుకు సిద్దం అయ్యింది. మొత్తంగా సమయం దగ్గర పడడంతో పరిణామాలు ఎలా ఉండ బోతున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా భిన్నమైన పరిస్థితి ఏర్పడింది. ఇకపోతే తెలంగాణలో కాలంమారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులలో లోక్‌సభకు ఎన్నికలు జరగనుండడంతో బీఆర్ఎస్ ఇరకాటంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నెలలు గడవకముందే ఈ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఈ రెండు పార్టీలను ఢీకొని నిలదొక్కుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపలేని పరిస్థితి ఎదురైతే ఆ తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో మున్సిపాలటీటలు అన్నీ కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. టపటపా వికెట్లు రాలుతున్నాయి. బిఆర్ఎస్ పట్ల నేతల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఒక్కొక్కరే అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. లోక్‌సభ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎంఎల్ఏలలో ఎంతమంది మిగులుతారో తెలియని పరిస్థితి ఉంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో మోడీదే హవా అంటూ..బిఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు బిజెపి కూడా పావులు కదుపుతోంది. తెలంగాణలో ప్రతిపక్షపాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ చూస్తోంది. దీనినుంచి బయటపడడానికి ఎన్డీఎలో చేరాలన్న ప్రతిపాదనలు బిఆర్ఎస్ ముందున్నాయని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా కేంద్రంలో అధికారం పంచుకోవాలన్న ఆలోచన కూడా వీరికి ఉంది. అందుకే ఈ మధ్య బిజెపి, బిఆర్ఎస్ పోత్తులపై విపరీతంగా వార్తలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నంత వరకు మజ్లిస్ పార్టీతో దోస్తానా ఉంది. ఇప్పుడు మజ్లిస్ పార్టీ కూడా మెల్లగా కాంగ్రెస్‌కు దగ్గరవుతోంది. ప్రస్తుత పరిస్థితులలో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీని ఎదుర్కొని నిలదొక్కుకుంటూ పార్టీని బతికించుకోవడం ముఖ్యమని అందుకు ఎన్‌డిఎలో చేరడం ద్వారా ఎంపి సీట్లు గెల్చుకోవాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. అప్పుడు మళ్లీ కేంద్రంలో అధికారం లో ఉండవచ్చన్నది కూడా వాదనగా ఉంది. ఒంటరిగా పోటీ చేయడం ద్వారా..లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తే దాని ప్రభావం పార్టీ మనుగడపై పడుతుంది. అదే జరిగితే పార్టీ నుంచి వలసలను అపలేమని మరికొందరు భయపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల గండాన్ని ఎదుర్కోవడం ఇప్పుడు బిఆర్ఎస్ ముందున్న అతి పెద్ద సవాల్‌గా చూడాలి. పార్టీ మనుగడ కోసం విధిలేని పరిస్థితులలో బిజెపితో




పొత్తు గురించి ఆలోచిస్తున్నామని పార్టీ నేతలు కొందరు చెప్పుకొచ్చారు. ఇప్పటికైతే విశ్రాంతి తీసుకుంటున్న కేసీఆర్‌కు ఇప్పుడు పార్టీని నిలబెట్టుకోవడం కత్తి మీద సామే అవుతుంది. శాసనసభ సమావేశాల్లో పాల్గొనకుండా ఎంతకాలం ఉండగలరన్నది కూడా ముఖ్యమే. ఏది ఏమైనా బీఆర్ఎస్ నాయకులకు భవిష్యత్తు అగమ్య గోచరంగా కనిపిస్తున్నది. ఈ కారణంగా బీజేపీతో పొత్తు పెట్టుకుంటే... అని ఆలోచన చేస్తున్నారు. మరోవైపు సిఎం రేవంత్ సవాళ్లు విసురుతున్నారు. అవినీతి కేసులు కూడా తరుముకుని వస్తున్నాయి. కాళేశ్వరం గుదిబండగా మారనుంది. అవినీతి చిట్టాల్లో ఒక్కో అవినీతి మెల్లగా బయటకు రాగలదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా జారుకుంటే పార్టీని కాపాడుకోవడం వల్లకాదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లేచి నిలబడలేదని, దానిని దెబ్బతీస్తే విపక్షంలో తామే ఉంటామని బిజెపి కూడా ఆలోచిస్తోంది. బీజేపీ రాష్ట్ర నాయకులు కూడా బీఆర్ఎస్‌తో పొత్తుకు సుముఖంగా లేరు. మోడీ చరిష్మాతో పోతే కనీసం పది ఎంపి సీట్లు గెలుస్తామన్న ధీమాలో స్థానిక బిజెపి నేతలు ఉన్నారు. కాంగ్రెస్ కూడా కమ్యూనిస్టులతో కలసి పోరాడడం ఖాయంగా ఉంది. మజ్లిస్ కలసివస్తే ఆలోచిస్తామన్న ధోరణిలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడంకోసమే జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నానని ప్రకటించిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించి కొంతమంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు. దీంతో తెలంగాణకు చెందిన ఆ పార్టీ నాయకులు భ్రమల్లోకి వెళ్లారు. ఇక మోడీని ఢీకొట్టేది కెసిఆర్ మాత్రమే అని ప్రచారం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. కాంగ్రెస్ సారథ్యంలో ఇండియా కూటమి ఇప్పుడు మోడీకి వ్యతిరేకంగా అవతరించింది. అందులో కూడా కెసిఆర్‌కు ఛాన్స్ లేదు. ఈ క్రమంలో బిజెపితోనే బలవంతపు సంసారం చేయాలి. అదికూడా బిజెపి ఒప్పుకుంటేనే. లేకుంటే ఒంటరి పోరు తప్పదు. ఈ పోరులో బిఆర్ఎస్ గెలవడం అంత సులభం కాకపోవచ్చు. అలాగే తెలంగాణ ప్రజల తిరస్కరణకు గురైన కేసీఆర్ ఇకపై జాతీయ రాజకీయాల గురించి ఆలోచించే అవకాశం లేకుండా చేసుకున్నారు. రేవంత్ కూడా మెల్లగా అడుగులు వేస్తూ కెసిఆర్ ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి చిట్టాలను విప్పుతున్నారు. విపరీతమైన అధికార దుర్వినయోగం జరిగిందని, అవన్నీ బట్టబయలు కానున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో కేంద్రం అండ ఉండాలని కెసిఆర్ భావిస్తున్నారు,. అయితే పొత్తులు ఎలా ఉంటాయన్నది ముమ్ముందు తేలనుంది.

# అందిరి కన్నూ ఈ సీటుపైనే




ఖమ్మం,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశావహులకు ఖమ్మం సీటు హాట్ కేక్‌లా మారింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి ఇది గ్యారెంటీగా మారింది. దీంతో అందరి కన్నూ ఖమ్మంపై పడింది. కాటికి కాళ్లు చాపుకున్న వారు కూడా మేము సైతం అంటున్నారు. ఇక్కడ ప్రధాన పోటీదారుగా ఉన్న మాజీమంత్రి రేణుకాచౌదరి రాజ్యసభకు వెళ్లడంతో మరికొందరికి ఇప్పుడు ఈ సీటుపై కన్నుపడింది. అయితే అదిష్టానం ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందన్నది పక్కన పెడితే ఎవరికి వారు తామే అర్హులమని కాంగ్రెస్‌లో ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ నేత విహెచ్ కూడా ముందు వరసలోకి వచ్చారు. నాకు అన్యాయం జరిగింది కనుక ఖమ్మం సీటు ఇవ్వాలన్నది ఆన అభిమతంగా ఉంది. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరి స్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబసభ్యులు టికెట్ రేసులో ఉండగా, ఇప్పుడు మరికొన్ని కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి. తమకంటే తమకే అవకాశం కల్పించాలంటూ పార్టీ సీనియర్లు బహిరంగంగా కోరుతున్నారు. ఇలా ఖమ్మం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న డజన్ మంది లీడర్లు ఎవరి ప్రయత్నాల్లో వారుంటే, పొత్తుల్లో భాగంగా ఈ సీటును తమకు కేటాయించాలని సీపీఐ పట్టుబడుతుండడం ఆసక్తి రేపుతోంది. మొత్తంగా ఖమ్మం పార్లమెంట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ ఎక్కువయ్యింది. తొలుత ఇక్కడి నుంచి సోనియాను బరిలోకి దింపాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు తీర్మానం కూడా చేసింది. అయితే అనూహ్యంగా సోనియా రాజ్యసబకు వెళ్లి పోయారు. కనుక ఆమె ఇక పోటీచేసే అవకాశం లేదు. ఒకవేళ ప్రియాంక ఓకే చెబితే ఇక పోటీ అన్నది ఉండదు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ రాజకీయాల్లో ఉంటూ, సోనియా కుటుంబానికి వీరవిధేయుడిగా చెప్పుకునే వీహెచ్ కూడా ఖమ్మం సీటు కోసం పట్టుపడ్తున్నారు. తనకంటే అర్హతలెవరికి ఉన్నాయో చెప్పాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్ కూడా తాజాగా రేసులోకి వచ్చారు. హైదరాబాద్ సెంట్రిక్ గా పాలిటిక్స్ చేసే ఆయన, ఇటీవల ఖమ్మం డీసీసీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖమ్మం పార్లమెంట్ టికెట్ తనకివ్వాలని హైకమాండ్‌ను కోరారు. ఇక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్‌తో పాటు వ్యాపారవేత్త వీవీసీ రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరికి కాంగ్రెస్ ఇటీవల రాజ్యసభ సీటు కేటాయించడంతో ఆమె పోటీ నుంచి తప్పుకున్నారు. లేదంటే ఆమో కూడా రేసులో ఉండేవారే! మరోవైపు కామ్రేడ్లు కూడా ఖమ్మం సీటుపై కన్నేశారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని, ఒక్క అసెంబ్లీ సీటుతో సరిపెట్టుకున్న సీపీఐ, ఇప్పుడు తమకొక పార్లమెంట్ సీటు కేటాయించాలనే డిమాండ్ పెట్టింది. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్‌తో చర్చలు జరిపినప్పటికీ పొత్తులు, సీట్ల సర్దుబాటుపై నిర్ణయం హైకమాండ్‌దేనని ఇక్కడి లీడర్లు స్పష్టం చేయడంతో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీపీఐ జాతీయ నేతలు చర్చించినట్టు సమాచారం. రాష్ట్రంలో తమకు పట్టున్న ఐదు ఆప్షన్లను కామ్రేడ్లు ముందుకు తెస్తున్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి స్థానాల్లో ఏదో ఒకటి కేటాయించాలని కోరుతున్నారు. ఇటీవల కొత్తగూడెం అసెంబ్లీ సీటును గెల్చుకోవడంతో పాటు సంస్థాగతం గా బలంగా ఉన్న ఖమ్మం పార్లమెంట్? స్థానం వైపే సీపీఐ మొగ్గుచూపుతోంది. 2014 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు పెట్టుకోగా, ఖమ్మం సీటును సీపీఐకి ఇచ్చారు. ఆ పార్టీకి అప్పుడు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కె.నారాయణ ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. మళ్లీ ఇప్పుడు తమకే కేటాయించాలని సీపీఐ కోరుతోంది. 2014 ఎన్నికల్లో వైసీపీకి సీపీఎం మద్దతివ్వగా, అప్పుడు వైసీపీ తరపున పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలిచారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్‌లో ఉండగా, సొంత తమ్ముడు ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఇప్పుడు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. హైకామండ్ ఎవరిని ఆదరిస్తుందో చూడాలి.

# పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

మహబూబ్‌నగర్,బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ వల్లనే పాలమూరు ఆగమైందని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పాలమూరుకు ఒక్క చుక్కరలేదని విమర్శించారు. ఈ మేరకు పాలమూరు ప్రజల తరుపున కేసీఆర్ కు బహిరంగ లేఖ రాశారు. పాలమూరుకు కల్వకుర్తి, నెట్టంపాడు, జూరాల, డిండి ప్రాజెక్టుల ద్వారా నీళు వస్తున్నాయని చెప్పారు . కృష్ణ బేసిన్ నీళ్ళు తమకు రావాల్సింది పెన్నా బేసిన్ ద్వారా ఆంధ్రవాళ్లు నీళ్లు తరలించుకు పోతున్నారని లేఖలో ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియమాకాలతో రాష్ట్రాన్ని సాధిస్తే .. కేసీఆర్ కుటుంబ పాలన చేశారని విమర్శించారు. పాలమూరు ఓట్లతో రాజకీయ పునర్జన్మ పొందిన కేసీఆర్... నీళ్లు ఆంద్రా వాళ్లకు, నియామకాలు ఆయనకుటుంబానికి, నిధులు ఆంధ్రా కాంట్రక్టర్ లకు అప్పగించి లక్షల కోట్లు కమిషన్ తీసుకున్నారని ఆరోపణలు గుప్పించారు. తప్పు చేయలేదని చెప్పే దమ్ము ధైర్యం ఉంటే కేసీఆర్ మహబూబ్ నగర్ నుంచి పోటీ చేయాలని వంశీచంద్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాటు దుర్మార్గపు పాలన కొనసాగించారని, తెలంగాణ ప్రజలను మోసం చేసి కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని వంశీచంద్?రెడ్డి లేఖలో తెలిపారు. రేవంత్ ప్రజా పాలన చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. అబద్దపు మాటలు చెబుతూ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# వైభవంగా శ్రీకళ్యాణ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు

తిరుపతి,తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ధ్వజారోహణ ఘట్టంతో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు స్వామివారికి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మీన లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు.18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. కంకణబట్టార్ శ్రీ శేషాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జేఈవో శ్రీ వీరబ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ, కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 29 నుండి మార్చి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. శ్రీనివాసమంగాపురంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 4న గరుడసేవ, మార్చి 5న స్వర్ణరథోత్సవం, మార్చి 7న రథోత్సవం, మార్చి 8న చక్రస్నానం జరుగనున్నట్టు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. గురువారం రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామివారు పెద్ద శేష వాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. తమిళనాడులోని తిరునిన్రవూరుకు చెందిన శ్రీమద్ రామానుజ కైంకర్య ట్రస్టు ప్రతినిధులు రెండు గొడుగులను కానుకగా అందించారు. ఈ గొడుగులను ఆలయం వద్ద జేఈవో వీరబ్రహ్మంకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకాధికారి మరియు సిపిఆర్వో డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 2,692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులేనా..?

హైదరాబాద్ : మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. 11,062 పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు. అయితే దాదాపు 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, మీరు ఏటా రెండు సార్లు చేపట్టాలని ప్రవీణ్ కుమార్ ఉన్నారు. నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చిన కొన్ని అంశాలను రేవంత్ ముందు ఉంచి, వాటిని పరిశీలించాలని నిర్ణయించారు.

సీఎం రేవంత్ ముందు ఉంచిన అంశాలు ఇవే..

1. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బీఎడ్ (BEd) అభ్యర్థులకు ఎస్జీటీ (SGT) పోస్టులకు అర్హత లేనట్లే. ఈ లెక్కన కొత్త %దీజు౦% కాలేజీలకు అనుమతి ఇవ్వక పోవడం మంచిది.
2. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యా శాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదాపుగా నాలుగు లక్షలు ఉన్నది. కానీ కేవలం 2629 పోస్టులే ఉన్నట్లుగా వార్తలొస్తున్నాయి. ఈ పోస్టులు ఎలాగైనా పెంచే విధంగా చూడగలరు.
3. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించింది. నిజానికి టెట్ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించాలి. ఈ సారి కూడా టెట్ నిర్వహించి నోటిఫికేషన్ వేస్తే బాగుంటుంది. లేదా టెట్, డీఎస్సీ ఇద్దరూ ఒకే సారి కూడా చేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్ కాబట్టి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు.
4. ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లలో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70 శాతం పదోన్నతి, 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్. దీని వల్ల బీఎడ్ అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో vitality దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే కొన్ని గురుకులాల్లో లాగా ఈ నిష్పత్తిని 50:50 లాగా సర్వీస్ రూల్స్‌ను మారిస్తే అందరికీ లాభమైతది.
5. చాలా కాలంగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆగి పోయింది. వీళ్లను ఎంత అర్జంటుగా రిక్రూట్ చేస్తే (ప్రతి స్కూల్‌కు ఒకరు) అంత మంది తెలంగాణ బిడ్డలు సృజనాత్మకంగా,ఆరోగ్యంగా తయారవుతారు.
6. పాఠశాలల్లో మానసిక నిపుణుల (కౌన్సిలర్లు) ను నియమిస్తే తప్పకుండా విద్యార్థులపై ఒత్తిడి తగ్గి ఆత్మహత్యలకు అవకాశం ఉంటుంది.
7. డీఎస్సీ 2008 అభ్యర్థులు న్యాయం కోసం తొక్కని గడప లేదు. వారికి పక్క రాష్ట్రంలో న్యాయం జరిగింది. మన దగ్గర కూడా వాళ్ల కన్నీళ్లను తుడిచే ప్రయత్నం చేయగలరు. 8. కులం ఆశావహులు బ్యాక్ లాగ్ ఖాళీలను ఎలాగైనా నివారించేందుకు 'అవరోహణ కావాలి' రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం నుండి శుభవార్త కోసం ఎదురు చూస్తున్నారు.

# వైసిపిలో చేరిన మాజీ ఐఏఎస్

అమరావతి,సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ ఐఏఎస్ అధికారి ఏ.ఎండి. ఇంతియాజ్ చేరారు. ఇంతియాజ్ స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. గతంలో ఆయన సెర్ప్ సీఈవోగా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా.. కర్నూలు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా ఇంతియాజ్ పేరును సీఎం జగన్ పరిశీలిస్తున్నారు. ముఖ్యనేతలు, ఎమ్మెల్యే, జిల్లా నేతలతో ఆయన అభ్యర్థిత్వంపై జగన్ చర్చిస్తున్నారు.

# రేవంత్ భాష మార్చుకోక పోవడం దారుణం

హనుమకొండ,సీఎం రేవంత్ రెడ్డిపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ అయ్యాక భాష మార్చుకుంటాడని అనుకున్నా. కానీ రోజు రోజుకు సహనాన్ని కోల్పోయి ప్రతిపక్షంపై దాడి చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హనుమ కొండలో ఆయన మీడియా సమావేశాంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై మాట్లాడుతున్న వారిపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి తీరు జుగుప్సాకరంగా ఉందని మండిపడ్డారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త రాష్ట్రమైన తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారు. కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థల మెప్పుపొందారని గుర్తు చేశారు. తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయం కోసమే వాడుకుంటుందని విమర్శించారు. చిన్న చిన్న లోపాలు ఉంటే సరి చేసి రైతులకు నీళ్లందించాలి. ఏవైనా తప్పులు జరిగితే చర్యలు తీసు కోవాలని మేమే చెబుతున్నాం. అలాంటప్పుడు రాజకీయం చేయడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పేరుకే జాతీయ పార్టీ కానీ అదో కుటుంబ పార్టీ అని ఆరోపించారు. రాజకీయాలకు మగతనానికి సంబంధం ఏంటి? సోనియా, ప్రియాంక ఇద్దరు మహిళల నాయకత్వంలో పనిచేస్తూ మగతనం గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మల్కాజ్‌గిరి సెగ్మెంట్‌లో ఒక్క సీటు ఎందుకు గెలుచుకోలేక పోయావని ప్రశ్నించారు. కాళేశ్వరంపై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టడానికే మేడిగడ్డకు బీఆర్ఎస్ వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఒక రాష్ట్రానికి సీఎం అనే విషయం గ్రహించి భాష మార్చుకోవాలని హితవు పలికారు.

# డిప్యూటేషన్లకు ఎర్రతివాచీ..

హైదరాబాద్,ఒకవైపు ఉద్యోగులకు నెలవారీగా వేతనాలు సకాలంలో అందని పరిస్థితి%ొా%పైగా నిధుల్లేక లేక అభివృద్ధి పనులు పట్టాలెక్కడం లేదు. పురోగతి పనులకు అతీగతి లేదు. కాంట్రాక్టర్లు సైతం బకాయి బిల్లులు చెల్లిస్తేనే పనులు చేపడతామంటూ నిరసన ప్రదర్శనలు చేపడుతున్నారు. ఆశించిన స్థాయిలో ఆస్తిపన్ను వసూళ్లు లేవు. ఈ పరిస్థితిలో అధికార యంత్రాంగం లోపాలను సరిదిద్దుకుని పొదుపు మంత్రాలతో సంస్థను గట్టెక్కించాల్సి ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లోనూ ఇష్టారీతిన డిప్యూటేషన్లపై వస్తున్న అధికారులతో బల్దియా ఖజానాకు మరింత భారంగా మారుతున్నది. అసెంబ్లీ ఎన్నికల ముందు దాదాపుగా 15 మంది డిప్యూటేషన్‌పై డిప్యూటీ కలెక్టర్లు జీహెచ్‌ఎంసీకి వచ్చారు. ఎన్నికలు అయ్యాక ఒకరిద్దరికీ తప్ప.. మిగిలిన వారికి పెద్దగా పని లేదు. కొన్ని రోజులుగా వీరిని ఖాళీగా కూర్చోబెట్టి జీతాలు ఇచ్చిన యంత్రాంగం..ప్రధాన కార్యాలయంలో సర్దుబాటు చేశారు. అయితే ఇటీవల కాలంలో ఎన్నికల బదిలీల్లో భాగంగా పురపాలక శాఖకు సంబంధించిన దాదాపు 14కి పైగా మున్సిపల్ కమిషనర్లు డిప్యూటేషన్‌పై జీహెచ్‌ఎంసీకి వచ్చారు. వీరిని సర్దుబాటు చేసే క్రమంలో గతంలో ఎన్నడూ లేని విధంగా డిప్యూటీ కమిషనర్లుగా ఎస్‌డబ్ల్యూఎం బాధ్యతలు అప్పగించారు. ఇష్టారీతిన వస్తున్న డిప్యూటేషన్లతో ఖజానాకు భారమే తప్ప..వారి వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఇటీవల కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సంస్థలో ఆర్థిక మాంద్యం ఉన్నప్పుడు అధికారులను తగ్గించాల్సింది పోయి వస్తున్న వారికి ఆహ్వానం పలుకుతున్నారని, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లతో సహా ఎందరో ఉన్నా రావాల్సిన ఆదాయాన్ని రప్పించలేక, ఆపై అడ్డగోలు అక్రమాలు జరుగుతున్నా వాటిని అడ్డుకట్ట వేయలేకపోతున్నారని నిండు సభలో పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో లోపాలను ఎత్తిచూపారు. కమిషనర్ రోనాల్డ్ రాస్ అప్పటి వరకు కొనసాగిన అదనపు కమిషనర్ (అడ్మిన్) సరోజను బదిలీ వేటు వేశారు. అయితే డిప్యూటీ కలెక్టర్ల విషయంలో మాత్రం నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. కౌన్సిల్ సమావేశం జరిగిన తర్వాతే దాదాపు డజను మందికి పోస్టింగులిచ్చారు. పోనీ ఈ పోస్టింగులైన అధికారుల స్థాయికి తగ్గట్లు బాధ్యతలున్నాయా అంటే అదీలేదు. గతంలో ఒకరు చేసిన పనినే నలుగురైదుగురికీ అప్పగించారు. దీంతో అధికారులు..వారికి అవసరమైన చాంబర్లు, కార్లు, సిబ్బందితో జీహెచ్‌ఎంసీకి ఖర్చుల భారం మరింత పెరుగుతుందే తప్ప..తగ్గదు. కేవలం తమ అవసరాల కోసం హైదరాబాద్ కు వచ్చేవారికి పునరావాస కేంద్రంగా జీహెచ్‌ఎంసీ మారుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నా పట్టించుకోవడం లేదు.

### అంతా గందరగోళం

గతంలో సంస్థలో వైద్యం, ఆరోగ్యం, పారిశుధ్యం, దోమల నివారణ, కుకల నియంత్రణ తదితరమైనవన్నీ ఒకే అడిషనల్ కమిషనర్ నిర్వహించేవారు. అది సైతం ఐఏఎస్ అధికారి కాదు. సహాయకులుగా ఒక జాయింట్ కమిషనర్ ఉండే వారు. ప్రస్తుతం ఆరోగ్యానికి ఒక అడిషనల్ కమిషనర్, పారిశుధ్యానికి మరో అడిషనల్ కమిషనర్, ఇందులో ఒకరు ఐఏఎస్ ..అడిషనల్ కమిషనర్లకు సహాయకంగా నలుగురైదుగురు జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు. వీరందరికీ కార్లతో సహా సకల సదుపాయాలు జీహెచ్‌ఎంసీ ఖజానా నుంచే అందుతాయి. ఇటీవల జీహెచ్‌ఎంసీకి బదిలీపై వచ్చిన ఇద్దరు డిప్యూటీ కమిషనర్లకు రెండు జోన్లలోని పారిశుధ్య పనులు అప్పగించారు. మరో అడిషనల్ కమిషనర్‌కు లీగల్, విద్యుత్ విభాగం బాధ్యతలు అప్పగించారు. ఇంకో స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌కు ఎన్నికల విభాగం జాయింట్ కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. రెవెన్యూ విభాగం నుంచి వచ్చిన డిప్యూటీ కలెక్టర్‌కు సైతం ఎన్నికల విభాగంలోనే మరో జాయింట్ కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఇంకో స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌కు ఆరోగ్య విభాగంలో జాయింట్ కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకో విభాగంలో ఎంతమందిని నియమిస్తున్నారో అంతే లేదు.

### వివాదాస్పద డీసీలకు కీలక పోస్టులు

ఇటీవల డిప్యూటీ కమిషనర్ల బదిలీలు జరిగాయి. ఇందులో ఇద్దరికీ కీలక పోస్టుల్లో బాధ్యతలు అప్పగించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అల్వాల్‌లో పనిచేసిన సమయంలో ఓ డీసీ మహిళపై అసభ్యంగా ప్రవర్తించడం, మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసి.. సదరు డీసీని ప్రాధాన్యత లేని పోస్టులో నియమించాలని ఆదేశించింది. కానీ సదరు డీసీని హయత్‌నగర్ బాధ్యతలు అప్పగించారు. మరో డీసీ అవినీతి ఆరోపణలు ఉండగా, సికింద్రాబాద్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ ఇద్దరి పోస్టుల వెనుక కాంగ్రెస్ పెద్దలు, ప్రొఫెసర్ ఉన్నట్లు చర్చ జరుగుతున్నది.

### భారమని తెలిసినా.. ఎందుకీ మౌనం?

జీహెచ్‌ఎంసీలో ప్రస్తుతం ప్రతి నెలా వేతనాలు, పెన్షన్లకు రూ. 120-130 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. అయితే సంస్థలో అవసరాల మేరకు మాత్రమే డిప్యూటేషన్లకు ప్రోత్సహించాలి. కానీ అలా జరగడం లేదు. హైదరాబాద్‌లో ఉండాలనుకునే ఉద్యోగులంతా పైరవీతో కొందరు..కమిషనర్‌ను సంప్రదించి మరికొందరు వస్తున్నారు. పోనీ వచ్చిన వారితో ఆశించిన స్థాయి ఫలితాలు శూన్యమనే చెప్పాలి. ఎందుకంటే జీహెచ్‌ఎంసీకి రావాల్సిన ఆదాయం రావడం లేదు. చెత్త సమస్యలు తగ్గడం లేవు. విద్యుత్ విభాగం నగరంలో చీకట్లను నివారించలేకపోతోంది. ప్రకటనల విభాగం అక్రమాలకు అడ్డాగా మారింది.

# మోడీ నుంచి దేశాన్ని రక్షించుకుందాం



విశాఖ:దేశంలో ఏ మూలకు వెళ్లి.. ఎవరిని ప్రశ్నించినా గత పదేళ్లలో ధరలు పెరిగి బతకలేకపోతున్నామని, మోడీ పాలన పోయి భవిష్యత్తులో మంచి రోజులు వస్తాయనే ఆశతో ఉంటామని చెబుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని, లౌకిక విలువలను బిజెపి నాశనం చేసిందని, అందుకే వచ్చే ఎన్నికల్లో ముద్దా(సమస్య)లా ? మోడీయా ? అన్న తర్వాత దేశ ప్రజలు తేల్చుకుని, నూటికి 90 శాతం ప్రజలు ఓట్లేసి బిజెపిని అధికారం నుంచి వెళ్లగొట్టాల్సి ఉంది. గురువారం ఉదయం విశాఖలోని డాబాగార్డెన్స్ వద్దనున్న అల్లూరి సీమరాజు విజ్ఞాన క్షేత్రం కిసాన్ సంయుక్త మోర్చా కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన 'బిజెపి కో హఠావో.. దేశ్ కో బచావో' నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉత్తరాంధ్ర ప్రాంతీయ సదస్సు జరిగింది. కాంగ్రెస్ జాతీయ నాయకులు మణిశంకర్ అయ్యర్, స్వరాజ్య పార్టీ జాతీయ నాయకులు యోగేంద్ర యాదవ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, జై భారత్ పార్టీ నాయకులు వివి.లక్ష్మీనారాయణ, కొనసాగుతున్నారు. ముఖ్య వక్తగా హాజరైన మణిశంకర్ అయ్యర్ మాట్లాడుతూ.. దేశాన్ని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ బారి నుంచి రక్షించుకోవడమే ధ్యేయంగా బిజెపియేతర పార్టీలు 2024 ఎన్నికల్లో పనిచేయాలన్నారు. మోడీ పాలనలో దేశంలో గణతంత్ర, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలు కాలరాయబడ్డాయని, వచ్చే ఎన్నికల్లో బిజెపిని దేశం నుంచి వెళ్లగొట్టి లౌకిక ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టినప్పుడే అంబేద్కర్ రాజ్యాంగ విలువల పరిరక్షణ జరుగుతుందని అన్నారు. రామభక్తునిగా మోడీ ప్రచారం బూటకమని, గాంధీయే నిజమైన రామభక్తుడని, అయినా గాంధీ నిర్ణయాలను ఆర్‌ఎస్‌ఎస్ నేతలు సావర్కర్ వంటివారు వ్యతిరేకించారని అన్నారు. సావర్కర్ ఆశీస్సులున్న గాడ్సేనే గాంధీని హతమార్చాడన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావన బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు తిరస్కరిస్తున్నందున. రాష్ట్రాల వారికి లొంగని పార్టీలను మోడీ ఇబ్బంది పెడుతూ ఇడి, సిబిఐ నిఘా సంస్థలను ఉసిగొలుపుతోందని గుర్తు.స్వరాజ్య పార్టీ జాతీయ నేత యోగేంద్రయాదవ్ మాట్లాడుతూ.. తెల్ల దొరలతో పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట వారసత్వాన్ని ఆంధ్రప్రజలు పుణికిపుచ్చుకుని త్వరలో జరిగే ఎన్నికల్లో మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలన్నారు. బిజెపిని, దాన్ని బలపరిచే పార్టీలను ఓడించాలని. పదేళ్లలో దేశాన్ని ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పి మోడీ ఓట్లడగడం లేదని, 50 ఏళ్లలో కాంగ్రెస్ ఏమీ చేయలేదని చెబుతూ చమత్కారంగా ప్రచారం సాగిస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో 45 శాతం నిరుద్యోగం పెరిగిపోయిందని, ఉత్తరప్రదేశ్‌లో 55 వేల పోలీసు పోస్టులకు పరీక్ష నిర్వహించగా 45 లక్షల మంది హాజరవ్వడంతో యుపి ట్రాఫిక్ జామ్ అయిపోవడం కళ్లారా చూశారు. తీరా వారంతా పరీక్ష రాసాక పేపర్ లీకై ఆ కాస్త పరీక్ష రద్దయిపోవడం గమనిస్తే దేశంలో పరిస్థితి ఎలా ఉంది. కోవిడ్ కాలంలో ప్రజల ఆర్థిక పరిస్థితులు దిగజారిపోగా ఒక్క అదానీ ఆస్తులే రూ.66 వేల కోట్ల నుంచి రూ.12 లక్షల కోట్లకు ఎగబాకడం గమనార్హమన్నారు. రైతులకు కనీస మద్దతు ధర విషయంలోనూ బిజెపి దగా చేస్తోందని. ఎపిలో టిడిపి, జనసేన, వైసిపిల్లో ఎవరికి ఓటేసినా బిజెపికేసినట్టేనని అన్నారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వ వినాశకర విధానానికి విశాఖ కేంద్ర బిందువుగా నిలిచిందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను లేకుండా చూస్తున్నారు. రైల్వేజోన్ ఇవ్వకుండా చేశారన్నారు. వికసిత్ భారత్ నిర్మాణం కాకుండా విషాద భారత్‌ను మోడీ మార్చారని అన్నారు. సిపిఐ నాయకులు జెవి.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని మోడీ డొల్లగా మారుస్తున్నారని. ప్రత్యేక హెూదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రత్యేక హెూదా, విభజన హామీలు ముగిసిన అధ్యాయం కాదన్నారు. కేంద్రంతో పొత్తు కోసం టిడిపి, జనసేన వెంపర్లాడడం తగదన్నారు. జై భారత్ పార్టీ వివి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఇటీవల మోడీ ద్వారకా సముద్ర గర్భంలోకి వెళ్లాలని చూశానని, బంగాళాఖాతంలోకి వెళ్లాలని ఎద్దేవా చేశారు. సదస్సులో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, కిల్లో సురేంద్ర, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.రమేష్, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ, ఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేషు, భారత్ బచావో సంస్థ కన్వీనర్ గూడూరు సీతామలక్ష్మి. సదస్సులో రాజ్యాంగాన్ని రక్షించాలంటూ సీపీఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు తీర్మానం ప్రవేశపెట్టగా సదస్సు ఏకగ్రీవంగాఆమోదించింది.

### కూకట్‌పల్లి రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ

హైదరాబాద్,కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ లోని రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం లో చోరీ జరిగింది. ఫిబ్రవరి 29వ తేదీ గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొందరు దొంగలు.. రికార్డ్ రూమ్ కి చెందిన నాలుగు గ్రిల్స్ తో పాటు రెండు తలుపులు తొలగించి కార్యాలయంలోకి చొరబడ్డారు. తర్వాత ఉదయం 8 గంటలకు ఆఫీస్ కు వచ్చిన అధికారులు.. చోరీ జరిగినట్లు గుర్తించి.. కూకట్ పల్లి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్స్ సిబ్బంది.. వివరాలు సేకరించింది. అనంతరం ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు

# మోడీ సౌర సైరన్...

న్యూఢిల్లీ,దేశంలో సౌరవిద్యుత్ ఉత్పత్తితో అనుసంధానం చేస్తూ కోటి కుటుంబాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కేంద్ర ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో నిర్ణయానికి ఆమోదం లభించింది. ఇళ్ల పై కప్పులపై సౌర యూనిట్ల పథకం 'పిఎం సూర్యఘర్ః ముఫ్త్ బిజిలీ యోజన' పథకం రూ 75,201 కోట్ల వ్యయ అంచనాలతో కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. కోటి కుటుంబాలను ఈ పథకం లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారు. నిర్ణీత లబ్ధిదారులకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒక్కంటికి రూ 78,000 సబ్సిడీగా ఇస్తారు. ఈ కోటి కుటుంబాలకు ప్రతి నెలా 300 కోట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా వారే వాడుకునే అవకాశం కల్పిస్తారు. ఇదే ఈ సూర్య శక్తి పథకం అసలు ఉద్దేశం. లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపి సారధ్యపు కేంద్ర ప్రభుత్వం పలు వర్గాలను ఆకట్టుకునే రీతిలో ఇతరత్రా కూడా పలు నిర్ణయాలు తీసుకుంది.కాగా ఎన్నికల షెడ్యూల్ ముందు కేంద్ర మంత్రి మండలి ప్రత్యేక సమావేశం మార్చి 3వ తేదీన జరుగుతుంది. దీనికి ముందు గురువారం ఇప్పుడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఇతరత్రా కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీ తరువాత కేంద్ర సమాచార ప్రసార మంత్రి అనురాగ్ ఠాకూర్ విలేకరుల సమావేశంలో కేబినెట్ నిర్ణయాలను ప్రకటించారు. ఇంధన వనరుల రంగంలో ఇధిక స్వయం సమృద్ధికి అనువుగా సౌరశక్తి పథకం ప్రధాని మోడీ ఆలోచనల ఆవిష్కరణకు అవకాశం కల్పించినట్లు, దీని లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ వాడకపు అవకాశం కూడా కల్పించినట్లు తెలిపారు. దీని వల్ల దేశంలో సౌర విద్యుత్ విప్లవం తలెత్తడంతో పాటు, సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఇంధన సమృద్ధి దిశలో దేశ పయనంలో నిర్మాణాత్మక సంస్థలు అవుతారని వివరించారు. ఫిబ్రవరి 13వ తేదీన ప్రధాని ఈ స్కీంను లాంఛనంగా ఆరంభించిన గుర్తు చేశారు.

### పథకం వివరాల లెక్కలు

ఇప్పుడు అధికారికంగా కోటి కుటుంబాల ప్రమేయంతో అమలులోకి వచ్చే ఈ పథకం రెండు రకాల యూనిట్ల సౌర విద్యుత్ ఉత్పాదన యూనిట్లను ఖరారు చేశారు. 2 కెడబ్లు సామర్థపు సౌర శక్తి ఉత్పాదన యూనిట్‌కు కేంద్రం ఇచ్చే ఆర్థిక సాయం (సిఎఫ్‌ఎ) 60 శాతం వరకూ ఉంటుంది. కాగా 3 కిలోవాట్ల వరకు ఈ సిఎఫ్‌ఎను వర్తింపచేస్తారు. 1 కెడబ్లు సిస్టమ్‌కు రూ 30000 సబ్సిడీ ఉంటుంది. రెండు యూనిట్ల వారికి రూ 60వేలు, దీనికి మించి ఉత్పత్తి సామర్థపు సౌరశక్తి యూనిట్లకు రూ 78,000 సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేషనల్ పోర్టల్ ద్వారా కుటుంబాల వారు సబ్సిడీకి దరఖాస్తు చేసుకుంటే, అర్హులను ఎంపిక చేసుకునే వారి ఇండ్లపై సోలార్ టవర్స్ ఏర్పాటుకు వీలేర్పడుతుంది. ఇక సోలార్ ప్లాంట్ల ఏర్పాటు విషయంలో సాంకేతిక సాయాన్ని కూడా ఈ పోర్టల్ అందిస్తుంది.ప్లాంట్ల ఏర్పాటుకు అవసరం అయ్యే పనిముట్లకు సంబంధించి కూడా జన్మత్ లేని విధంగా తక్కువ వడ్డీతో కూడిన రుణాలు అందజేస్తారు. ఇది దాదాపు 7 శాతం వరకు ఉంటుంది. ఈ స్కీంలో భాగంగా ప్రతి జిల్లాలో ఓ ఆదర్శ సౌర గ్రామం ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సాహం అందిస్తారు. గ్రామీణ ప్రాంతాలలో మరిన్ని ఎక్కువ సంఖ్యలో ఇటువంటి ప్లాంట్లు ఏర్పాటుకు దీని వల్ల వీలేర్పడుతుందని మంత్రి ఈ పథకాన్ని వివరించారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాటు అయ్యే సౌర విద్యుత్ కేంద్రాల వల్ల పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్ విభాగాలు కూడా ఈ సౌరశక్తిని తగు విధంగా వాడుకునేందుకు వీలవుతుంది. ఆయా సంస్థలు కూడా తమతమ ప్రాంతాలలో సోలార్ ప్లాంట్ల ఏర్పాట్లకు తగు విధంగా ప్రజలలో చైతన్యం కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

అన్నదాతలకు సబ్సిడీ.. డిఎపి ఎరువు ఇకపై కూడా రూ 1350కే

దేశంలోని వ్యవసాయదారులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఎరువు సబ్సిడీ నిర్ణయం కూడా తీసుకుంది. మంత్రి మండలి ఆమోదించిన వాటిలో



ఖరీఫ్ సీజన్‌కు ఫాస్ఫేట్, పొటాషియం (పికె) ఉత్పత్తులకు రూ 24,420 కోట్ల మేర సబ్సిడీని ఖరారు చేసే నిర్ణయానికి ఆమోదం తెలిపింది. ఇక భూసార పౌష్టికంగా వాడే డిఎపి ఇకపై కూడా క్వింటాలుకు రూ 1,350గా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ఠాకూర్ విలేకరులకు చెప్పారు. డిఎపితో పాటు ఇతరత్రా పికె మందులకు కూడా ఇప్పటి ధరలే ఉంటాయి. 202425 ఖరీఫ్ పంటకాలం అంటే ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకూ ఈ ధరల వర్తింపు కొనసాగుతుంది. ఇప్పుడు 50 కిలోల డిఎపి ఎరువు మార్కెట్‌లో రూ 1350కే విక్రయిస్తున్నారు. ఈ ధరలే కొనసాగుతాయి. తమ ప్రభుత్వం పూర్తిగా రైతు మిత్రత్వ పథకాన్ని పాటిస్తుందని దీనికి అనుగుణంగానే రైతులకు పొటాషియం ఇతరత్రా ఎరువులను తక్కువ ధరకే విక్రయించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

### రూ 1.26 లక్షల కోట్ల మేర చిప్ తయారీ యూనిట్లు

దేశంలో మూడు సెమికండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన నిర్ణయానికి కూడా కేంద్ర మంత్రి మండలి ఆమోదం ప్రకటించింది. ఇందులో భాగంగా పలు సంస్థలు సాంకేతిక వినూత్నతకు ఉపకరించే చిప్‌ల తయారీకి దిగుతాయి. ఈ విధంగా మొత్తం మొత్తం విలువ రూ 1.26 లక్షల కోట్ల విలువైన చిప్ యూనిట్ల తయారీకి వీలేర్పడుతుంది. ఇప్పుడు ఈ చిప్ తయారీకి దిగే సంస్థలలో టాటా గ్రూప్, జపాన్‌కు చెందిన రెనెసస్ కూడా ఉన్నారు. మొత్తం మూడు యూనిట్ల పెట్టుబడి విలువ రూ 1.26 లక్షల కోట్లు వరకూ ఉంటుంది. చిప్‌ల అవసరాలు పెరుగుతూ ఉండటంతో ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గించుకునే ఉద్దేశ్యం ఈ చిప్‌ల యూనిట్లకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.మూడు యూనిట్లు ప్రధానంగా డిఫెన్స్, టెలికం రంగాలకు సంబంధించిన చిప్‌లను రూపొందించాల్సి ఉంటుంది. నిర్మాణ ఉత్పత్తి లక్షం 100 రోజులుగా ఖరారు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ మూడు యూనిట్లను దేశంలోని సెమికండక్టర్ల అభివృద్ధి ఇతరత్రా కార్యక్రమాల పరిధిలో ప్రారంభిస్తారు. కాగా ఈ యూనిట్లకు ప్రభుత్వం నుంచి రూ.76,000 కోట్ల మేర సాయం ఉంటుంది. టాటాకు చెందిన టిసాట్ అసోంలోని మోరిగాన్‌లో ఓ యూనిట్‌ను ఆరంభిస్తుంది. కాటా టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సెమికండక్టర్ ఫ్యాబ్‌ను తైవాన్ కంపెనీ సహకారంతో గుజరాత్‌లోని ధోలేరాలో చేపడుతుంది. ఇక మూడో యూనిట్‌ను థాయ్‌లాండ్‌కు చెందిన స్టార్స్ మైక్రోఎలక్ట్రానిక్స్ సంస్థ గుజరాత్‌లోనే సనంద్‌లో ప్రారంభిస్తుంది.

### పులుల సంరక్షణకు ఐబిసిఎ ఏర్పాటు

పులులు ఇతరత్రా చిరుత జాతి వన్యప్రాణుల పరిరక్షణకు ప్రపంచస్థాయి వ్యవస్థ అంతర్జాతీయ బిగ్ క్యాయా అలయన్స్ (ఐబిసిఎ) ఏర్పాటుకు కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. భారతదేశం ప్రధానంగా ఉండే ఈ బిగ్‌క్యాట్ అలయన్స్ బహుళజాతి , బహుళ సంస్థల ప్రాతినిధ్యపు సంస్థగా ఉంటుంది. పులుల సంఖ్య ఎక్కువగానే ఉంటే మొత్తం 96 దేశాల కూటమిగా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. ఈ ప్రాణులను కాపాడేందుకు అవసరం అయిన ఉమ్మడి వేదికగా పనిచేస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.

# శభాష్ పోలీస్ వీరులారా ?

కరీంనగర్,ఓ కానిస్టేబుల్ సాహస కృత్యం వ్యక్తి ప్రాణాలు నిలిపింది. దీంతో ఇప్పుడు ఆ కానిస్టేబుల్‌ను అంతా అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే..ఇంటిలో జరిగిన చిన్న గొడవ కారణంగా మనస్థాపానికి గురయ్యారు ఒక యువకుడు. దీంతో తన పొలంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. ఆతనిని గమనించిన పోలీస్ కానిస్టేబుల్ భుజాలపై ఎత్తుకొని పొలాల గట్ల పై నుండి రెండు కిలోమీటర్ల మేర పరుగెత్తుకుంటూ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. వెంటనే చికిత్స అందించడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడగలిగాడు. ఈ సంఘటన కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో చోటు చేసుకుంది. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కుర్ర సురేష్ అనే వ్యక్తి ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడి పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. చుట్టుపక్కల వారు గమనించి 100 కు సమాచారం ఇవ్వడంతో బ్లూ కోట్స్ కానిస్టేబుల్ జైపాల్, హోమ్ గార్డ్ కిన్నెర సంపత్ సంఘటన స్థలానికి పది నిమిషాల్లో చేరుకున్నారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడాలనే తపనతో ఏమాత్రం ఆలోచించకుండా సురేష్?ని కానిస్టేబుల్ జైపాల్ భుజాన ఎత్తుకొని పొలం గట్ల మధ్యనుండి సుమారు రెండు కిలోమీటర్ల మేర పరిగెత్తి గ్రామంలోకి తీసుకొచ్చాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఆటోలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సురేష్?ను పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఎంతో శ్రమపడి అపస్మారక స్థితికి వెళ్లిన సురేష్ ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ జైపాల్‌ను, హోమ్ గార్డ్ సంపత్‌ను వీణవంక ఎస్ఐ వంశీకృష్ణతో పాటు గ్రామస్తులు అభినందించారు. సురేష్ ఇంట్లో గొడవ పడి పొలం వద్ద బుధవారం పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ జయపాల్, హోంగార్డు కిన్నెర సంపత్ లు అక్కడికి చేరుకున్నారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న సురేష్ ను జయపాల్ భుజాన వేసుకుని సుమారు 2 కిలో మీటర్ల వరకూ పొలాల గట్ల మీద మోసుకుంటూ వచ్చారు. అనంతరం కుటుంబ సభ్యుల సాయంతో జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. శ్రమించి రైతు ప్రాణాలు కాపాడిన బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్, ఇతర సిబ్బందిని ఎస్ఐ వంశీకృష్ణ, స్థానిక నేతలు అభినందించారు.

# బీఆర్ఎస్ డీలా!

హైదరాబాద్,భారత రాష్ట్ర సమితిని తెలంగాణ ప్రజలు పూర్తిగా విస్మరించారా? ఎప్పుడైతే పార్టీ పేరులోంచి తెలంగాణను తొలగిస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారో అప్పటి నుంచే కేసీఆర్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టాలని తెలంగాణ జనం డిసైడైపోయారా అంటే పరిశీలకుల నుంచి ఔననే సమాధానమే వస్తోంది. అదాలా ఉంటే.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పరాజయం పాలైన కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిన క్షణం నుంచీ బీఆర్ఎస్ కు వరుసగా షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వలసలూ పెరిగాయి. వలసల జోరు చూస్తుంటే.. బీఆర్ఎస్ మనుగడే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పార్టీ మారుతున్న వారిపై విమర్శలు చేయడానికి కూడా ఆ పార్టీ అధినేతకు అవకాశం లేని పరిస్థితి నెలకొంది. ఆయన పార్టీ మారుతున్న వారిపై ఏమైనా విమర్శలు చేస్తే.. తాను అధకారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారికి తలుపులు బార్లా తెరిచి మరీ స్వాగతం పలకడమే, వారికి పదవులు కట్టబెట్టిన సంగతి గుర్తు చేసి నిలదీస్తారన్న భయం ఆయన మౌనం వహించేలా చేస్తుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన పరాభవాన్ని పక్కన పెట్టి కనీసం లోక్ సభ ఎన్నికలలోనైనా పుంజుకునేలా పార్టీని, క్యాడర్‌ను సమాయత్తం చేద్దామంటే అందుకు పరిస్థితులు సానుకూలంగా కనిపించడం లేదు. రాష్ట్రంలో ఉన్న 17 లోక్ సభ నియోజకవర్గాలకూ అభ్యర్థులను ఎంపిక చేయడమే కష్టంగా మారిన పరిస్థితి. ఈ దశలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని కనుసైగతో కంట్రోల్ చేసిన, ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా వ్యూహరచనలు చేసిన కేసీఆర్ ఇప్పుడు ఇంత డీలా పడిపోయారేమిటి? అని పరిశీలకులే విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ పరిస్థితి ఇలా ఉంటే మరో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు మాత్రమే ప్రత్యేకమైన దూకుడుతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పొరపాట్లు, తప్పిదాలను కడిగి పారేస్తున్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో జరిగిన అవకతవకలు, అవినీతి, అక్రమాలపై బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పుకోలేని విధంగా ఆధారాలతో సహా చెరిగిపోతున్నారు. ఈ తరుణం లోక్ సభ ఎన్నికలలో కనీసం కొన్ని స్థానాల్లోనైనా విజయం సాధించి ఆబోరు కాపాడుకోవాలని కేసీఆర్ తహతహలాడుతున్నారు. ఆ విధంగా లోక్ సభ ఎన్నికలలో పుంజుకోవాలని చూస్తున్న ఆయన బీజేపీతో పొత్తుపై పార్టీ పరంగా లీకులు ఇచ్చారు. అయితే కేసీఆర్ ఈ ఎత్తుగడ కూడా ఘోరంగా విఫలమైంది. బీజేపీతో పొత్తు వార్తలపై ఆ పార్టీ సీనియర్ నేత బండి సంజయ్ ఘాటుగా బదులిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు అని ఎవరైనా అంటే చెప్పు తీసుకెళ్లండి అంటూ ఆయన బహిరంగంగా ప్రకటించారు. దీనికి బీఆర్ఎస్ నుంచి గట్టిగా బదులిచ్చే నేతే లేకపోయారు. దీంతో బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ తహతహలాడుతుందని అందరికీ తెలిసిపోయింది. ఈ తరుణంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఉక్కిరి బిక్కిరి అయ్యే విధంగా లోక్ సభ ఎన్నికల్లో కనీసం ఒక్క స్థానంలోనైనా విజయం సాధించి చూపండి అంటూ సవాల్ విసిరారు. అయినా కీలకమైన కేసీఆర్ నుంచి కానీ, బీఆర్ఎస్ నేతలైన కేటీఆర్, హరీష్ రావుల నుంచి స్పందన లేదు. దీంతో పార్టీ క్యాడర్‌లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. మరో వైపు ఎన్నికల ముందు రేవంత్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలనూ ఒకదాని వెంట ఒకటిగా అమలు చేస్తూ తనది మాటల సర్కార్ కాదు, చేతల ప్రభుత్వమని చాటుతున్నారు. లోక్ సభ ఎన్నికల కాంగ్రెస్ కు పూర్తి సానుకూల వాతావరణం ఏర్పడేలా చేసింది. అదే సమయంలో బీఆర్ఎస్ పరిస్థితి రోజుకూ అగమ్య గోచరంగా మారిపోతోంది. లోక్ సభ ఎన్నికలలో పోటీకి అభ్యర్థులనే ఎంపిక చేసుకోలేని దయనీయ స్థితికి ఆ పార్టీ దిగజారిపోయింది. అలాగే ఎన్నికల అజెండా కూడా ఇంకా ఖరారు చేసుకోలేని పరిస్థితి ఉంది. మేడిగడ్డ కుంగుబాటు, కాళేశ్వరం వైఫల్యాలు ఆ పార్టీని వదలకుండా వెంటాడుతున్నాయి. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్ పూర్తిగా డిఫెన్స్ లో పడిపోయింది. ఎంతగా అంటే కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ సందర్శనకు ఆహ్వానించినప్పుడు నిరాకరించిన బీఆర్ఎస్.. ఇప్పుడు అదే మేడిగడ్డ సందర్శనకు ముహూర్తం ఖరారు చేసింది. తన వైఫల్యాన్ని జనంలో మరోసారి భూతద్దంలో చూపే ప్రయత్నంగా బీఆర్ఎస్ మేడిగడ్డ సందర్శనలో పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు.. ఏం చెప్పి ప్రజల ఓట్లడగాలన్న విషయంలో స్పష్టత లేని అయోమయ స్థితిలో బీఆర్ఎస్ ఉంటే.. అధికార కాంగ్రెస్ కొలువుదీరిన ఈ మూడు నెలల వాగ్దానాలను విస్తృతంగా ప్రచారం చేయడం తోపాటు, అధికారంలో ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతున్నాయి. ఇక బీజేపీకి అయితే రామమందిరం ప్రధాన ప్రచారాస్త్రంగా ఉంది. ఏ అజెండా లేకుండా ఉన్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమే. ఈ పార్టీలో కేసీఆర్ మౌనం వీడడం వల్ల ఆయన నాయకత్వంపై పార్టీ నేతలే కాదు, క్యాడర్ కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

# అన్నింటికీ సర్దుబాట్లే! ఖజానాపై మరింత భారం



హైదరాబాద్,అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణ ఖజానాపై ఈ ఏడాది మరికొన్ని అదనపు వ్యయాల మోత మొదలవనుంది. మూడు పద్దులకే బడ్జెట్‌లో 40శాతం కేటాయించాల్సి రానుంది. దీంతో ఆర్థిక సమన్వయానికి చిక్కులు తప్పేలా లేవని ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పింఛన్ల భారం భారీగా పెరుగుతూ వస్తోంది. 2017-18లో రూ.22,671 కోట్లుగా ఉన్న ఈ వ్యయాలు, 2021-22లో రూ.30,256 కోట్లకు చేరగా, ఈ ఏడాది మరో రూ.5 వేల కోట్ల పెరుగుదల ఖాయమని తెలుస్తోంది. ఇక మూడేళ్లుగా ఉద్యోగుల వయో పరిమితి పెంపు కారణంగా నిలిపోయిన రిటైర్మెంట్లు ఈ ఏడాది నుంచి ప్రారంభమతున్నాయి. దీంతో బడ్జెట్ కేటాయింపుల్లో 23.74శాతం వేతనాలకు, పింఛన్లకు 11శాతం, వడ్డీ చెల్లింపులకు 15.03శాతం వ్యయం కానుంది. ఈ ఏడాది పింఛన్లకు రూ.14,026 కోట్లు, వడ్డీ చెల్లింపులకు రూ.19,161 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ మూడు పద్దులకే రూ.63,442 కోట్లను ఖర్చు చేసేందుకు ఆర్థిక శాఖకు ఇబ్బందిగా మారింది.

### వడ్డీలు చెల్లింపులకే 33వేల కోట్లు..

ఈ ఏడాది నుంచి ఏటా 8నుంచి 10 వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు. ఐదేళ్లలో రూ.44 వేల కోట్ల వ్యయం అవనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉద్యోగ విరమణ వయసును 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచడంతో 2021 మార్చి 31నుంచి రిటైర్మెంట్లు నిల్చిపోయాయి. 2021లో రిటైర్ కావాల్సిన ఉద్యోగులు ఈ ఏడాది మార్చి తర్వాత పదవీ విరమణకు అర్హులు అవుతున్నారు. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రేంవత్ సర్కార్‌కు మరో గుదిబండగా ఇది మారనున్నది. ఐదేళ్లలో 44,051మంది ఉద్యోగులు పదవీ విరమణకు రూ.33 వేల కోట్ల ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

### పీఆర్సీ కమిటీ వేగం

త్వరలో పీఆర్సీ ప్రకటన దిశగా తెలంగాణ రెండో పీఆర్సీ కమిటీ వేగం పెంచింది. మరోవైపు ఐఆర్‌పై కూడా ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే.. ప్రభుత్వ వేతనాల వ్యయం మొత్తం రెవెన్యూ వ్యయంలో 23.74శాతానికి చేరినట్లు తేలడంతో భారీ మొత్తంలో పీఆర్సీ ప్రకటన ఉంటుందా లేదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల వాటా రెవెన్యూ వ్యయంలో 11.07 శాతంగా నమోదవడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్టు ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### మార్చిలో సానుకూలత వచ్చేనా..

కాగా, ఉద్యోగుల పెండింగ్ కోరికలైన ఐఆర్, పీఆర్సీలకు ఫిబ్రవరి తర్వాత కొంతమేర సానుకూల వాతావరణం నెలకొంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి.. తెలంగాణ రెండో వేతన సవరణ అమలులో భాగంగా ప్రభుత్వ రాబడి, ఖర్చుల వివరాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ మేరకు కసరత్తు ప్రారంభించిన కమిటీ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు తన పనిని ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అమలు చేస్తామని హామీనిచ్చింది. ఫిట్‌మెంట్‌పై ఇప్పటికే శాఖలవారీగా సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు, సలహాలు సేకరిస్తున్నారు. మార్చి 5, 6 తేదీల్లో హోంశాఖకు సంబంధించిన అధికారులతో పీఆర్సీ కమిషన్ భేటీ కానున్నట్టు తెలుస్తోంది.

### ఐఆర్, పీఆర్సీలపై ప్రభావం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఏటా జనవరిలో ఒక విడత, జులైలో మరో విడత కరవు భత్యం విడుదల చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వ డీఏ, కేంద్ర ప్రభుత్వ డీఏ ప్రకటనపై ఆధారపడి ఉంటుంది. ఏటేటా ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల భారం ప్రభుత్వంపై భారీ పెరుగుదల నమోదవుతోందని, బడ్జెట్ అంచనాలకంటే గతేడాది ఈ వ్యయం 7శాతం ఎక్కువగా నమోదైందని గుర్తించారు. మొత్తం రెవెన్యూ వ్యయంలో జీతాలపై ఖర్చు 36.16 శాతానికి చేరుకుంది. 2014-15లో వేతనాలు, జీతాల ఖర్చు రూ.12,200 కోట్లు కాగా 2016-17నాటికి రూ.21,897 కోట్లకు చేరుకున్నది. ఇందులో ప్రణాళికేతర పద్దులో రూ. 20,557 కోట్ల, ప్రణాళికా పద్దులో రూ.1340 కోట్లుగా ఉన్నది.

### వడ్డీ చెల్లింపులకు అధికమొత్తం కేటాయింపు..

ఇక.. వడ్డీ చెల్లింపులకు 2014-15లో రూ.5,227 కోట్లు అవసరం కాగా 2016-17నాటికి రూ.8,609 కోట్లకు చేరుకున్నది. పింఛన్లు 2014-15లో రూ.4,210 కోట్లు కాగా 2016-17లో రూ.9,011 కోట్లకు చేరింది. కీలకమైన సబ్సిడీలలో 2014-15లో రూ.3,587 కోట్లు కాగా 2016-17కు రూ.5,935 కోట్లకు చేరాయి. మొత్తంగా 2014-15లో ఈ ఖర్చులు రూ. 25,224 కోట్లు కాగా 2023-24కు రూ.65,452 కోట్లకు చేరుకుంది. ఈ ఏడాది కేవలం మూడు పద్దుల వ్యయం రూ.63,442 కోట్లకు చేరింది.

# ఇదేమీ సీట్ల పంపిణీ వ్యవహారం



కాకినాడ,టిడిపితో జనసేన సీట్ల ఒప్పందంపై ముద్రగడ పెదవివిరిచారు. ఇంతకన్నా దారుణం ఉండదన్నారు. పూర్తిగా లొంగిపోయినట్లుగా ఉందంటూ.. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ముద్రగడ మరో లేఖాస్త్రం సంధించారు. ఇన్ని రోజులు గ్యాప్ ఇచ్చిన ఆయన ఇప్పుడు మరోసారి విమర్శలు అందుకు న్నారు. ఇన్ని రోజులు జనసేనలో ముద్రగడ పద్మనాభం జాయిన్ అవుతారని అంతా అనుకున్నారు. కానీ పవన్ కల్యాణ్ వెళ్లి ఆహ్వానించకపోవడంతో ముద్రగడ బాగా హర్ట్ అయినట్టు ఆ లేఖ చూస్తే అర్థమవుతోంది. దీనికి తోడు తాడేపల్లి గూడెం సభలో పవన్ మాట్లాడుతూ.. తనతో వచ్చే వాళ్లంతా పోరాడే వాళ్లు అయి ఉండాలే కానీ సలహాలు ఇచ్చే వాళ్లు వద్దే వద్దని తెగేసి చెప్పేశారు. ఇది కూడా ముద్రగడను బాగా కెలికేసిందని తెలుస్తోంది. ఇంతకీ పవన్‌కు ముద్రగడ రాసిన లేఖలో ఏముందంటే... '2019 ఎన్నికల ముందు కవాతు సందర్భంగా కిర్లంపూడి వస్తానని కబురు పంచారు. అయోధ్య వెళ్ళొచ్చిన తరువాత కిర్లంపూడి వస్తానని మరోకసారి కబురు పంపించారు. ఎటువంటి కోరికలు లేకుండా మీతో కలుస్తానని చెప్పడం జరిగింది. అన్ని వర్గాలకు న్యాయం జరగడం కోసం పార్టీని ముందుకు తీసుకువెళ్ళడానికి నా వంతు కృషి చేయాలని, ఎటువంటి ఫలితం ఆశించని సేవ మీతో చేయించాలని అనుకున్నాను. మన ఇద్దరి కలయిక అనగానే యావత్ జాతి చాలా బలంగా కోరుకున్నారు. వారి అందరి కోరికతో నా గతం, నా బాధలు, అవమానాలు, కోరికలు అన్ని మరచి మీతో ప్రయాణం చేయడానికి సిద్ధపడ్డానండి. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ ఒరవడి తీసుకురావాలని చాలా బలంగా ప్రయత్నం చేద్దామని ఆశించాను. మీరు కూడా ఇదే ఆలోచనతో ఉన్నారి నమ్మానండీ... కానీ దురదృష్టవశాత్తు మీరు నాకు ఆ అవకాశం ఇవ్వలేదండీ. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు మొత్తం టి.డి.పి కేడర్ బయటకు రావడానికి భయపడిపోయింది. అంతా ఇళ్ళకే పరిమితమైపోయారు. అలాంటి సమయంలో తమరు జైలుకి వెళ్లి వారికి భరోసా ఇవ్వడం సామాన్యమైన విషయం కాదండి. చరిత్ర తిరగరాసినట్టు అయ్యిందండీ. వారి పరపతి విపరీతంగా పెరగడానికి ఎదరు ఎన్ని చెప్పినా మీరే కారణమని బల్లగుద్ది చెప్పగలనండి. ప్రజలంతా మమ్మల్ని ఉన్నత స్థానంలో స్థానంలో చూడాలని తహతహలాడారు. పవర్ షేరింగ్‌కు ప్రయత్నించి 80 సీట్లు అడుగి, ముందుగా మిమ్మల్ని రెండేళు సీఎంగా చేయమని కోరి ఉండాలండి. కానీ ఆ సావాసం మీరు చేయలేకపోవడం చాలా బాధాకరమండి. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో డబ్బు కోరడం గానీ, పదవుల కోసం పెద్ద నాయకుల గుమ్మాల వద్ద పడిగాపులు కాయడం గాని చేయులేదండి. ఆపరిస్థితి రాకుండా చేయమని భగవంతున్ని తరచూ ప్రార్థిస్తుంటానండీ. కానీ మీలా గ్లామర్ ఉన్న వ్యక్తి కాకపోవడం, ప్రజల్లో పరపతి లేనివాడిని అవ్వడం వల్ల మీ దృష్టిలో నేను లాస్ట్ గ్రేడ్ వ్యక్తిగా, తుప్పు పట్టిన ఇనుము లాంటివాడిగా ఉండటంతోనే వస్తానని చెప్పించి రాలేకపోయారు. మీ నిర్ణయాలు మీ చేతుల్లో ఉండవు. ఎన్నో చోట్ల పర్మిషన్లు తీసుకోవాల్సి ఉంటుంది.÷ఖ పార్టీ పోటీ చేసే 24 మంది కోసం నా అవసరం రాదు రాకూడదనిని భగవంతున్ని ప్రార్థిస్తున్నానండి.' అంటూ ముద్రగడ తనలేఖను ముగించారు.

# గ్యాస్ సబ్సిడీ అర్హులకు చేరేది రూ.415



హైదరాబాద్,సబ్సిడీ గ్యాస్ పథకానికి అర్హుల జాబితా రూపొందించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ.. ఏడాదికి ఎవరికి ఎన్ని సిలిండర్లు ఇవ్వాలన్న దానిపై లెక్కలు సిద్ధం చేసింది. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి అర్హులైన వారి మూడేళ్ల వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు ఏటా ఇవ్వాల్సిన గరిష్ట సిలిండర్ల సంఖ్య ఎనిమిదిగా తేల్చింది. ఈ పథకానికి తొలుత 39.78 లక్షల మందిని అర్హులుగా తేల్చగా.. తర్వాత ఆ సంఖ్య 39.50 లక్షలకు తగ్గింది. ఇది మరింత తగ్గవచ్చని అధికార వర్గాల సమాచారం. అర్హులైన వారిలో దాదాపు 9.10 లక్షల మంది అత్యధికంగా ఏటా 8 గ్యాస్ సిలిండర్లు చొప్పున వినియోగిస్తారని అధికారులు లెక్కలు తేల్చారు. దీంతో ఈ పథకం కింద సబ్సిడీపై ఇవ్వబోయే సిలిండర్ల సంఖ్య ఏడాదికి ఎనిమిదిగా నిర్ధారించారు. మొత్తంగా ప్రభుత్వం భరించాల్సిన సబ్సిడీ నెలకు రూ.71.27 కోట్లు, ఏడాదికి రూ.855.2 కోట్లుగా తేలింది. రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకానికి ఈ నెల 27న జీవో విడుదల చేసిన సంగతి తెలిసిందే.

ఇందులో ఉజ్వల కనెక్షన్ వినియోగదారులకు రూ.38.57 కోట్లు, సాధారణ గ్యాస్ కనెక్షన్ దారులకు రూ.816.65 కోట్లు అవుతుందని అంచనా వేశారు. రాష్ట్రంలో 11.58 లక్షల మంది ఉజ్వల గ్యాస్ కనెక్షన్ దారులు ఉన్నా.. సబ్సిడీ సిలిండర్ కోసం 5.89 లక్షల మంది మాత్రమే అప్లై చేసుకున్నారు. అయితే, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పై కేంద్రం ప్రతి సిలిండర్ కు రూ.340 సబ్సిడి ఇస్తుండడంతో వీటిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.155 చొప్పున రాయితీ ఇస్తే సరిపోతుంది. కాగా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మూడేళ్ల గ్యాస్ వాడకం లెక్కలు తీయగా.. కొందరు అతి తక్కువ గ్యాస్ వినియోగిస్తుంటే మరికొందరు అసలు గ్యాస్ వాడడం లేదని తేలింది. గత మూడేళ్లలో సిలిండర్ ను ఒక్కసారి కూడా తీసుకోని వినియోగదారుల సంఖ్య 1,10,706గా ఉంది. వీరిలో సాధారణ కనెక్షన్ దారులు 92,633 మంది కాగా, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఉన్న వారు 18,073 మందిగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో సాధారణ ప్రజలతో పాటు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్న వారిని కూడా మహాలక్ష్మి పథకం కిందకు తీసుకువస్తున్నారు. అయితే, పథకం లబ్దిదారులు గ్యాస్ సిలిండర్ తీసుకున్నప్పుడు పూర్తి ధర చెల్లించాల్సిందేనని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది. ఆ తర్వాత రూ.500 అదనంగా చెల్లించిన ధరను ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రీయింబర్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తోన్న రూ.40 రాయితీని కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు సమాచారం. హైదరాబాద్ లో సిలిండర్ ధర రూ.955 ఉంటే.. వినియోగదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.40 పోనూ మిగతా రూ.415ని రాష్ట్ర ప్రభుత్వం రాయితీగా బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుందని తెలుస్తోంది.

# కాపులపై సీఎం జగన్‌కు ప్రత్యేక శ్రద్ధ

విశాఖపట్నం,ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కాపులది కీలక పాత్ర అని.. కాపుల పట్ల సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలో కాపు సామాజిక భవనం భూమి పూజా కార్యక్రమంలో సుబ్బారెడ్డితో పాటు మంత్రులు, పార్టీ కీలక నేతలు పాల్గొని మాట్లాడారు.

సీఎం జగన్ కాపుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. కాపులకు రూ. 25 కోట్లు భూమి కేటాయించడమమే ఇందుకు నిదర్శనం. అదీ విశాఖ నడిబొడ్డున.. హైవే పక్కన 50 సెంట్లు కేటాయించడం సంతోషంగా ఉంది. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కాపులది కీలక పాత్ర. కాపులతో పాటు యాదవుల సామాజిక భవనం నిర్మాణం కోసం కూడా 50 సెంట్ల భూమి కేటాయించారు. రాజ్యసభ నిధుల నుంచి కాపు, యాదవ సామాజిక భవనాలకు కోటి రూపాయలు ఖర్చు చేస్తాను అని ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. రూ. 25 కోట్లు విలువైన 50 సెంట్లు భూమిని కాపు భవనానికి సీఎం జగన్ కేటాయించారు. త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తాం. విశాఖ నగరంలో ఇప్పటికే అనేక కళ్యాణ మండపాల నిర్మాణం పూర్తి చేశాం. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున 31మంది కాపులు పోటీ చేసేందుకు సీఎం జగన్ అవకాశం కల్పించారు. ఆ 31 మందిలో 29 విజయం సాధించారు. ఐదుగురికి మంత్రి పదవులు ఇచ్చారు. కాపుల ఆరాధ్య దైవం రంగాను చంపిన వారికి.. ముద్రగడ పద్మనాభంను అవమానించిన వారికి మద్దతు చెబుతారో.. కాపులకు మేలు చేసిన వారికి అండగా ఉంటారో మీరే(కాపులను ఉద్దేశించి..) నిర్ణయించుకోవాలని అని మంత్రి గుడివాడ అమర్నాథ్ పిలుపు ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు సీఎం జగన్ మేలు చేస్తున్నారు. బడుగు బలహీన వర్గాలకు పదవుల్లో పెద్ద పీట వేశారు. కాపు నేస్తం పథకం ప్రవేశ పెట్టారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కులగణన చేపట్టారు. కాపు బిడ్డకు ఎంపీగా పోటీ చేసే అవకాశం సీఎం జగన్ కల్పించారు. కాపులకు సేవ చేసేందుకు మేము ఎప్పుడు ముందు ఉంటాం అని బొత్స ఝాన్సీ అన్నారు. ఇంకా.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీదర్, కొండా రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన నాగర్‌కర్నూల్ ఎంపి రాములు



న్యూఢిల్లీ,తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీని వీడిన నాగర్‌కర్నూలు ఎంపీ రాములు బీజేపీలో చేరారు. గురువారం ఢిల్లీ పెద్దల సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్, బీజేపీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్ చుగ్, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొన్నారు.కాగా, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాములుకు మధ్య విభేదాలు ముదిరాయి. తానే ఎంపీ అభ్యర్థిని అంటూ బాలరాజు ప్రచారం చేసుకుంటుండటంతో రాములు బీఆర్ఎస్‌ను వీడినట్లు తెలుస్తుంది. తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్ కు వరస షాక్ లు తగులుతున్నాయి. గులాబీ పార్టీ నుంచి బీజేపీ, కాంగ్రెస్ లోకి చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిపోతోంది. తాజాగా నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ రాములు, ఆయన కుమారుడు భరత్ లు బీజేపీలో చేరారు. ఇంఛార్జ్ తరుణ్ చుగ్, కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో కాషాయ జెండా కప్పుకున్నారు. పార్టీ సభ్యత్వం అందుకున్నారు. వీరితో పాటు లోక్ నాథ్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డిలు బీజేపీలోకి చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ ఇన్‌ఛార్జ్ తరుణ్ చుగ్ మాట్లాడుతూ మచ్చలేని మనిషి ఎంపీ రాములు అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీది ముగిసిపోయిన అధ్యాయం అని, అది మునిగిపోయిన పడవ అని అన్నారు. బీఆర్ఎస్ నియంతృత్వ పాలన భరించలేక ప్రజలు ఓడించారన్నారు. ఎంపీ రాములు సేవలు బీజేపీకి ఎంతో అవసరం అవుతాయని వ్యాఖ్యానించారు. పదేళ్లలో ప్రధాని మోదీ చేసిన సంక్షేమ పథకాలే.. రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలు గెలిపిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.రోజు దేశంలో ఏదో ఒక ప్రాంతం నుంచి సమాజం కోసం పనిచేసే వారు బీజేపీలో చేరుతున్నారు. ప్రధాని నేతృత్వంలో పదేళ్లలో పేదరికానికి వ్యతిరేకంగా మోదీ యుద్ధం చేస్తున్నారు. పేదలకు ఇళ్లు, గ్యాస్, నీళ్లు, మరుగుదొడ్లు నిర్మిస్తున్నారని తరుణ్ చుగ్ వివరించారు. దేశ ఖ్యాతి, వికసిత భారత్ లక్ష్యాన్ని, పేదరిక నిర్మూలన కోసం ప్రధాని చేస్తున్న పనిని చూసి చూసి బీజేపీలో చేరుతున్నట్లు ఎంపీ రాములు స్పష్టం చేశారు. ఇక రాములు చేరికను స్వాగతించిన రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్.. తెలంగాణలో బీజేపీ తిరుగులేని శక్తిగా మారుతోందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ మునిగిపోయిన నావ.. కారు రిపేర్ అయ్యే పరిస్థితి లేదు. మార్పులో భాగంగా కాంగ్రెస్ లాభపడింది. కానీ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ పరిస్థితి చూస్తున్నాం. తెలంగాణలో బీజేపీ బలపడుతోంది. చాలామంది మా పార్టీలోకి వచ్చేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. తెలంగాణలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేయాలని ప్రజలు ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు. ఎంపీ రాములు బీజేపీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ముగిసిన అధ్యాయనమన్నారు. ఇంకా చాలా మంది బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరుతారని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేసి.. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిందన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో పదికి పైగా ఎంపీ స్థానాలు గెలచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని.. ఇక, కాంగ్రెస్-బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని లక్ష్మణ్ తెలిపారు.

# బిజెపి నేత జితేందర్ రెడ్డి ఆసక్తికర పోస్ట్



హైదరాబాద్,లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ఆసక్తికర కామెంట్స్ చేశారు. బట్టలు లేకుండా ఆలోచిస్తున్న ఓ చిన్నపిల్లోడి వీడియోను షేర్ చేశారు. దీంతో, బీజేపీ రాజకీయాలపైనే ఆయన ఇలా సెటైరికల్ కామెంట్స్ చేశారనే ప్రచారం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కాదా, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ట్విట్టర్ వేదికగా.. వాట్ టు డు, వాట్ నాట్ టు డు అంటూ ఎన్నికల ముందు ఆలోచిస్తున్నట్లు ఫన్నీ వీడియో షేర్ చేశారు. ఈ వీడియోలో చిన్నపిల్లాడు బట్టలు లేకుండా థింక్ చేస్తూ అటు ఇటూ తిరుగుతుంటాడు. ఇక, ఈ వీడియోను ప్రధాని మోదీ, అమిత్ షా, సునీల్ బన్సల్, తరుణ్‌చుగ్, జేపీ నడ్డా, శివప్రకాశ్‌కు ట్యాగ్ చేశారు. కాగా, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో జితేందర్ రెడ్డి మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు బీజేపీ అధిష్టానం ఆలోచన తీరు అలా ఉందనే అర్థం చేసుకోవాలా? లేక మరేదైనా అర్థం వచ్చేలా పెట్టారా? అని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఇక, గతంలో దున్నపోతులను వాహనంలో ఎక్కించి కొట్టే వీడియోను జితేందర్ రెడ్డి షేర్ చేయడంతో బీజేపీలో పెను దుమారమే చోటుచేసుకుంది. పార్టీ నేతలకు అదేవిధమైన ట్రీట్మెంట్ ఇవ్వాలని అర్థం వచ్చేలా నాడు వీడియో షేర్ చేసిన విషయం తెలిసిందే. ఇక, తాజాగా ఈ వీడియో హాట్ టాపిక్‌గా మారింది. .

## కాంగ్రెస్ ఖాతాలో జగిత్యాల మున్సిపాలిటీ

జగిత్యాల,జగిత్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలో పడింది. కాంగ్రెస్ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా జ్యోతి ఎన్నికయ్యారు. కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ కౌన్సిలర్లు మద్దతు ఇచ్చారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ఆ పార్టీ కౌన్సిలర్లు బిగ్ షాక్ ఇచ్చారు. సంజయ్ ఆదేశాలను ధిక్కరించి మరీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు వేరే వాళ్లకు జైకొట్టారు. బీఆర్ఎస్ ప్రతిపాదించిన వాణికి కాకుండా.. జ్యోతికి మద్దతు తెలిపారు కౌన్సిలర్లు. కాంగ్రెస్ కౌన్సిలర్లు సైతం జ్యోతికే సపోర్ట్ చేశారు. దీంతో బీఆర్ఎస్ ప్రతిపాదించిన వాణి ఓటమి పాలయ్యారు. ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఏంటంటే.. సంఖ్యా బలం ఉండి కూడా బీఆర్ఎస్ ఛైర్మన్‌ను పదవిని కోల్పోయింది . దీంతో జగిత్యాల కొత్త మున్సిపల్ ఛైర్మన్‌గా అడువాల జ్యోతి ఎన్నికయ్యారు. వాణికి 23 ఓట్లు పడగా.. జ్యోతికి 24 మంది కౌన్సిలర్లు మద్ధతు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్ల సపోర్ట్‌తో జగిత్యాల మున్సిపల్ ఛైర్మన్‌గా జ్యోతి ఎన్నికయ్యారు. జగిత్యాల మున్సిపల్‌లో మొత్తం 48 మంది కౌన్సిలర్లు ఉన్నారు. బుధవారం నిర్వహించిన మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికకు 35 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరయ్యారు. ఐదుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, ముగ్గురు బీజేపీ కౌన్సిలర్లు, ఒక ఎంఐఎం కౌన్సిలర్ హాజరయ్యారు. అయితే ఒక బీఆర్ఎస్ కౌన్సిలర్ అందుబాటులో లేకపోవడంతో గైర్హాజరుగా ప్రకటించారు.

## వాలంటీర్లకు అవార్డులందించిన మంత్రి రజిని

గుంటూరు:ప్రభుత్వం వాలేంటీర్ సేవలను గుర్తించి సేవా మిత్ర సేవా వజ్ర పురస్కారాలను అందిస్తోంది.దీంట్లో బాగంగా గుంటూరులో మంత్రి విడదల రజిని వాలంటీర్లకు అవార్డులను అందించారు.సచివాలయ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరి గుంరించి వాలేంటీర్ కి తెలుసనని,అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని,1 వ తారీఖు వచ్చిన వెంటనే అవ్వ తాతలకు పెన్షన్ లు తెల్లవారు జామున ఇస్తున్నారని,వాలేంటీర్ వ్యవస్థ కు దేశంలోనే మంచి గుర్తింపు లభించిందని అన్నారు.ప్రతిపక్షాలు వాలేంటీర్ వ్యవస్థ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,వారు అధికారంలోకి వచ్చాక వ్యవస్థ ను తీసేస్తా అనడం సిగ్గు చేటు అని మండిపడ్డారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com